క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

17-11-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 238

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



తెలంగాణలో సందీప్ సక్సెస్ అవుతారా?

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా కర్ణాటక వ్యూహకర్త దారి పొడవునా అనేక ముళ్ళు.. దాటుకొని వెళ్లగలరా?

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు ఉంది తెలంగాణ కాంగ్రెస్ పరిస్థితి. ఆ పార్టీ అంటేనే వర్గ విభేదాలు, అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో నేతలు చేసే వ్యాఖ్యలు హీట్ పుట్టిస్తుంటాయి. ముఖ్యంగా జిల్లాల్లో వర్గాలుగా విడిపోయి ఎమ్మెల్యేలు, మంత్రులు ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారు. ఇటువంటి సమయంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఇన్చార్జిగా యువనేత, వ్యూహకర్త సందీప్ నియమితులు కావడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారితీస్తోంది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: ఉమ్మడి ఏపీ నుంచి మొదలుకొని తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత నియమితులైన ఏ ఇంచార్జ్ కూడా ప్రశాంతంగా పదవీకాలం పూర్తి చేసుకున్న దాఖలాలు లేవు. కుంతియా నుంచి దీపాదాసు మున్షి.. ఆ తరువాత మీనాక్షి నటరాజ్యం వరకు ప్రతి ఒక్కరు రాష్ట్ర కాంగ్రెస్ లోని వర్గ పోరు, సీనియర్ల అసంతృప్తి, అంతర్గత కుమ్ములాటలను తట్టుకోలేక తీవ్ర మనోవేదనకు గురయ్యారనేది బహిరంగ రహస్యం. పార్టీలో ఎవరికి వారు చక్రం తిప్పాలని చూసే తత్వంతో పాటు అధిష్టానానికి ఫిర్యాదులు చేసే సంస్కృతి కారణంగా ప్రతి ఇంచార్జ్ చేతులెత్తేసిన పరిస్థితులే గతంలో కనిపించాయి.. ఇప్పుడు అదే బాధ్యతను చేపట్టిన కొత్త ఇన్చార్జ్ సందీప్ ముందు కూడా అటువంటి అగ్నిపరీక్షలు ఉన్నాయి.

సీఎంతో సమన్వయంతోనే..

సందీప్ సక్సెస్ అవుతారా లేదా అనేది సీఎం రేవంత్ తో సమన్వయంతోనే ఆధారపడి ఉంటుంది. రాష్ట్రంలో పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ సీఎం రేవంత్ చేతికి పూర్తి పగ్గాలు అప్పగించి..



గిగ్ వర్కర్ల'తో రాజకీయం!

రాహుల్ గాంధీ భారీ ప్రకటనలు

అమలులో తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాల వెనుకబాటు

ఎన్నికల స్టంట్ అంటూ కొట్టి పారేస్తున్న విపక్షాలు

ఇటీవల గిగ్ వర్కర్ల సమ్మేళనానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. వారికి ఐదు లక్షల ప్రమాద బీమా, పది లక్షల ఆరోగ్య బీమా, వైపై సౌకర్యాలతో కూడిన విశ్రాంతి కేంద్రాలు కల్పిస్తామని.. వారి కుటుంబాల విద్య, వైద్య బాధ్యతలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. అయితే రాహుల్ గాంధీ చేసిన ఈ భారీ ప్రకటనలు గత ఎన్నికల ప్రచారంలోనూ చేశారు.



హైదరాబాదీలకు బిర్యానీ షాక్..

భారీగా పెరిగిన ధరలు!

- ప్లేట్‌పై రూ. 50 వరకు అదనపు భారం
- ముడిసరుకులు, గ్యాస్ ధరల పెరుగుదలే కారణమంటున్న యాజమాన్యాలు
- నగరవాసులపై నెలకు రూ. 54 కోట్ల మేర ప్రభావం

సజ్జనార్ ను తగులుకున్న రాజాసింగ్!

అవకతవకలపై సిబిఐతో దర్యాప్తు చేయాలని డిమాండ్

సీఎం రేవంత్ రెడ్డికి సంచలన లేఖ





క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: హైదరాబాద్ సిపి స్థానం నుంచి బదిలీ అయ్యారు సజ్జనార్. ఆయనపై చాలామంది ఆగ్రహంగా ఉన్నారు. కోపం పెంచుకున్నారు. వారిలో బిజెపి బహిష్కృత ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఒకరు. తాజాగా ఆయన నేరుగా

ఈ నెల 20న కోస్తాంధ్రను తాకనున్న తీవ్ర తుపాను..

- అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు
- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం
- ఈ సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం
- ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- గోదావరి, కృష్ణా, గుంటూరు సహా పలు జిల్లాలపై ప్రభావం
- ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు







పెన్షన్ లబ్ధిదారులకు గుడ్ న్యూస్!

రూ. 4 వేలకు పెరగనున్న పింఛన్ మొత్తం

రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణలో పెన్షన్ లబ్ధిదారులకు గుడ్ న్యూస్. ఇప్పటివరకు 2000 రూపాయల పింఛన్ మొత్తం అందుతూ వస్తోంది. ఇకనుంచి అది 4 వేల రూపాయలకు పెరగనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడుతోంది.



ఇండియా కూటమిలో లుకలుకలు!

యూపీలో కాంగ్రెస్ తీరును తప్పు పడుతున్న అఖిలేష్ యాదవ్

సీట్ల పంపకాల విషయంలో విభేదాలు

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరికొద్ది నెలలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు ముందు ఇండియా కూటమిలోని ప్రధాన భాగస్వామ్య

జనసేన జైత్రయాత్ర కొనసాగేనా?!

రెండో విడత మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల జాబితా విడుదల

రెండు కార్పొరేషన్ల మేయర్, మూడు మున్సిపాలిటీల చైర్మన్ అభ్యర్థుల ప్రకటన

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీ పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి రెండో విడత ఎన్నికలకు రంగం సిద్ధం అవుతుంది.



హైదరాబాద్‌పై చలి పంజా..

- 14 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు!
- తెలంగాణలో ఒక్కసారిగా పెరిగిన చలి తీవ్రత
- సిర్పూర్‌లో 11.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు
- ఉత్తరాది నుంచి వీస్తున్న పొడి గాలులే కారణం
- హైదరాబాద్‌లో 10 రోజుల పాటు ఇదే పరిస్థితి అంచనా





జనసేన జైత్రయాత్ర కొనసాగేనా?!

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 26న ఎన్నికలు జరగనున్నాయి. పొత్తులో భాగంగా జనసేనకు నాలుగు మేయర్ పదవులతో పాటు 21 మున్సిపల్, నగర పంచాయతీ చైర్మన్ పదవులను కేటాయించిన సంగతి తెలిసిందే. ఏపీలో మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలలో 17 కార్పొరేషన్లు, 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు గాను జనసేనకు ఈ వాటా దక్కింది. ఈనెల 1న తొలి విడత ఎన్నికలు పూర్తయ్యాయి. వివిధ కారణాలతో వాయిదా పడిన మిగిలిన పట్టణ స్థానిక సంస్థలకు ఈనెల 26న పోలింగ్ జరగనుంది.

ప్రత్యేక ప్రకటన..

జనసేనకు కేటాయించిన నాలుగు కార్పొరేషన్లకు సంబంధించి.. ఇప్పటికే రెండు కార్పొరేషన్ల ఎన్నిక పూర్తయింది. మిగిలిన రెండు కార్పొరేషన్లకు మేయర్ అభ్యర్థులను తాజాగా ఎంపిక చేస్తూ అధినేత పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జనసేన ప్రత్యేక ప్రకటన చేసింది. శ్రీకాకుళం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా డాక్టర్ దానేటి రాధా రాణి, కాకినాడ మేయర్ అభ్యర్థిగా ఆకుల భవాని పేర్లు ఖరారు చేశారు. రాజాం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బనిశెట్టి సౌజన్యలత, భీమవరం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ చుండూరి మల్లేశ్వరి, తాడేపల్లిగూడెం చైర్మన్ అభ్యర్థిగా పాలూరి వెంకటేశ్వరరావు పేర్లను ఎంపిక చేశారు. మొదటి దశలో జనసేన పోటీ చేసిన 15 మున్సిపాలిటీలు, మూడు నగర పంచాయతీల చైర్మన్



స్థానాలన్నింటిలోనూ ఘనవిజయం సాధించింది. పిఠాపురం, గొల్లప్రోలు, తుని, నిడదవోలు, నరసాపురం, పెడన, తిరువూరు, చిలకలూరిపేట, సాలూరు, అమలాపురం, సామర్లకోటలో జనసేన విజయం సాధించింది. విజయవాడ, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవులను సైతం జనసేన సొంతం చేసుకుంది. ఇప్పుడు రెండో విడతలో కూడా శతశాతం విజయాలు దక్కించుకోవాలన్న ఆలోచన కనిపిస్తోంది.

పోటీ రసవత్తరం..

శ్రీకాకుళం కార్పొరేషన్ లో పోటీ రసవత్తరంగా జరగనుంది. ఇక్కడ వైసిపి తరఫున మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి బరిలో నిలవనున్నారు. ఈమె గతంలో టిడిపి ఎమ్మెల్యేగా పని చేశారు. ఆమె కుటుంబం సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో కొనసాగేది. కానీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆమెకు టికెట్ దక్కలేదు. ఆపై మేయర్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. అయితే పొత్తులో భాగంగా ఈ కార్పొరేషన్ ను జనసేనకు కేటాయించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె వైసీపీలో చేరిపోయారు. ఆ పార్టీ అభ్యర్థిగా మారిపోయారు.

సజ్జనార్ ను తగులుకున్న రాజాసింగ్!

సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సజ్జనార్ హయాంలో జరిగినట్టు ఆరోపిస్తున్న వివిధ అవకతవకలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ లేఖ రాశారు సీఎం రేవంత్ రెడ్డికి. ఆయన కమిషనర్ గా ఉన్న సమయంలో కొన్ని కీలక కేసుల దర్యాప్తు ఉద్దేశపూర్వకంగానే పక్కదారి పట్టించారని.. ఆయన వ్యవహార శైలిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని రాజాసింగ్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో ఇది హాట్ టాపిక్ అవుతుంది. ఇప్పటికే సజ్జనార్ బదిలీ వెనుక కారణాలు ఇవి అంటూ అనేక రకాల అనుమానాలు బయటకు వస్తున్నాయి. ఇప్పుడు ఏకంగా ఓ ఎమ్మెల్యే బహిరంగ లేఖ రాయడం సంచలనంగా మారింది.

ఆ కేసుల పురోగతిపై అనుమానం..

ప్రధానంగా హైదరాబాద్ నగరంలో సంచలనం సృష్టించిన బంగారం దోపిడీ కేసుతోపాటు ఆమ్ వే కేసుల దర్యాప్తులో ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనిపించకపోవడాన్ని రాజాసింగ్ ప్రశ్నించారు. ఆయా కేసుల్లో అసలైన నిందితుల అరెస్టులు ఎందుకు జరగలేదని.. దర్యాప్తు ఎంత నత్తనడక సాగడానికి వెనుక ఉన్న ఆలస్యపు కారణాలు ఏమిటో ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే సమయంలో సజ్జనార్ కర్ణాటకలోని తన స్వగ్రామం పరిసరాల్లో భారీ ఎత్తున ఆస్తులు కొనుగోలు చేసినట్లు వస్తున్న ఆరోపణలు, ఆర్థిక లావాదేవీలపై నిష్పక్షపాత విచారణ



జరపాలని కోరారు. ఇటీవల జనార్ధన్ అనే వ్యక్తికి సంబంధించిన సోషల్ మీడియా వేదికగా వెలువడిన పోస్టులను, పరిణామాల తరువాత సజ్జనార్ తీరుపై ప్రజల్లో మరిన్ని అనుమానాలు బలపడ్డాయని రాజాసింగ్ తన లేఖలో ప్రస్తావించారు.

కేంద్ర సంస్థల తో దర్యాప్తు..

అయితే ఒక్కసారిగా ఎమ్మెల్యే రాజాసింగ్ విరుచుకు పడడం సంచలనం గా మారింది. పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం సడలకుండా ఉండాలంటే.. ఉన్నత స్థాయి అధికారులపై వస్తున్న ఇలాంటి తీవ్రమైన ఆరోపణలను తేలికగా తీసుకోకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మొత్తం వ్యవహారాలపై రాష్ట్ర పరిధిలోని సంస్థలతో కాకుండా కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ద్వారా స్వతంత్ర విచారణ జరిపించాలని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాలని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు ఎమ్మెల్యే రాజాసింగ్.

గిగ్ వర్కర్ల'తో రాజకీయం!

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: మరి మూడేళ్లుగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటకలో ఎందుకు అమలు చేయలేకపోయారని.. వారికి ఎందుకు ప్రయోజనాలు కల్పించలేదన్న ప్రశ్న ఇప్పుడు బలంగా తెరపైకి వస్తోంది.

మూడేళ్ల కిందట..

2023 డిసెంబర్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ. కానీ గిగ్ వర్కర్లకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. వారి సంక్షేమ చట్టం కేవలం కాగితాలు, వాయిదాలకు పరిమితం అయిందన్న విమర్శలు బలంగా ఉన్నాయి. ఎన్నికలకు ముందు అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరిగింది. కనీసం కార్మిక శాఖకు పూర్తిస్థాయిలో మంత్రిని నియమించడానికి ఏడాదిన్నర సమయం పట్టింది. ఏప్రిల్ 2026 లో గవర్నర్ ఆమోదం పొందిన తెలంగాణ ప్లాట్ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల చట్టం జూన్ 2న లాంచనంగా ప్రారంభమైంది. కానీ వీధి విధానాలు ఖరారు కాకపోవడంతో ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కార్మికులకు అందలేదు. రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన కోసమే హడావుడిగా నిబంధనలు విడుదల చేశారే తప్ప.. గత మూడేళ్లలో ప్రమాదాలకు గురైన వందలాదిమంది డెలివరీ బాయ్స్



కుటుంబాలకు ప్రభుత్వపరంగా అందిన భరోసా శూన్యం.

కర్ణాటకలో సైతం..

2023 మేలో కర్ణాటకలో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అక్కడ కూడా లక్షలాదిమంది వర్కర్లు పనిచేస్తున్నారు. అక్కడ చట్టం తీసుకురావడానికి ప్రభుత్వానికి రెండేళ్లకు పైగా సమయం పట్టింది. 2025 ఆగస్టులో కర్ణాటక ప్లాట్ఫారం బేస్డ్ గిగ్ వర్కర్స్ బిల్లును ఆమోదించి.. 2026 ఫిబ్రవరిలో అగ్రిగేటర్ కంపెనీల నుంచి ఒక శాతం నుంచి ఐదు శాతం వరకు సంక్షేమ రుసుము వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. కానీ క్షేత్రస్థాయిలో దాని అమలు నత్తనడకన సాగుతోంది. సంక్షేమ రుసుము వసూలు కోసం ఉద్దేశించిన పేమెంట్ అండ్ వెల్ఫేర్ ఫ్రీ వెరిఫికేషన్ సిస్టం పోర్టల్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. కంపెనీలు స్వచ్ఛందంగా లెక్కలు చూపి డబ్బులు జమ చేయాలనే నిబంధన పెట్టడంతో.. అగ్రిగెటర్ల నుంచి ఆశించిన స్థాయిలో నిధులు రాకపోవడం, కార్మికుల యూనిక్ ఐడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మందకుడిగా సాగడం విమర్శలకు భావిస్తోంది. రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉంది కాంగ్రెస్. కానీ అక్కడే అమలు చేయకుండా రాహుల్ అలా ప్రకటనలు చేయడం విమర్శలకు తావిస్తోంది. ఆరోగ్యారెంటీల అమలులోనే తడబడుతున్న తెలంగాణ ప్రభుత్వం.. ఇప్పుడు గిగ్ వర్కర్ల కుటుంబాల విద్య, వైద్య బాధ్యతలను కూడా తీసుకుంటామని రాహుల్ గాంధీతో కొత్త హామీలు ఇప్పించడం కేవలం రాజకీయ ప్రచార ఆర్భాటం మాత్రమే. ఇదే విషయంపై కేటీఆర్ సహా ప్రతిపక్ష నేతలు విమర్శలు కొనసాగిస్తూ వచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ ప్రయత్నం ఎన్నికల స్టంట్ అని గిగ్ వర్కర్స్ సైతం పెద్దగా పట్టించుకోవడం లేదు.

హైదరాబాద్‌పై చలి పంజా..

తెలంగాణలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ఉత్తర, ఈశాన్య దిశల నుంచి వీస్తున్న పొడి గాలుల ప్రభావంతో ఆదివారం పలు ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యు)లో అత్యల్పంగా 11.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో 13.4 డిగ్రీలుగా నమోదైంది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ చలి ప్రభావం అధికంగా ఉంది. తిర్యానిలో 12, కెరమెరిలో 13.3, వాంకిడిలో 13.7, జైనూర్, కాగజ్‌నగర్, రెబ్బెనలో 14.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాప్రా, చార్మినార్‌లో 13.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. పటాన్‌చెరులో 13.8, అమీర్‌పేట, శేరిలింగంపల్లిలో 14.1 డిగ్రీలు నమోదయ్యాయి. నగరంలో సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నాయని, జీహెచ్ఎంసీ పరిధిలో మరో 10 రోజుల పాటు ఇదే తరహా వాతావరణం కొనసాగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. పొడి వాతావరణం మరికొన్ని రోజులు కొనసాగనుండగా, ఉదయం వేళల్లో పొగమంచు కమ్మేస్తుండటంతో ప్రయాణాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి ప్రధాన బస్ స్టేషన్లలో ఉదయం ప్రయాణికుల రద్దీ తగ్గింది. చలి తీవ్రత దృష్ట్యా పిల్లలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాతావరణ మార్పుల వల్ల ఈ నెల 20 తర్వాత రాష్ట్రంలో వర్షాలు కురిసి, చలి తీవ్రత తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

హైదరాబాదీలకు బిర్యానీ షాక్..



(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా బిర్యానీ ప్రియులకు ఊహించని షాక్ తగిలింది. నగరంలో ఘుమఘుమలాడే బిర్యానీ ధరలు అమాంతం పెరిగాయి. దాదాపు అన్ని ప్రముఖ రెస్టారెంట్లు, హోటళ్లు ప్లేట్ బిర్యానీపై రూ. 50 వరకు ధరను పెంచేశాయి. దీంతో వీకెండ్ వచ్చినా, చిన్నపాటి సెలబ్రేషన్ చేసుకోవాలన్నా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే నిత్యావసరాల ధరలతో సతమతమవుతున్న సామాన్యుడికి ఈ పెంపు అదనపు భారంగా మారింది. నగరంలో సుమారు 25,000 హోటళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. ఉద్యోగాలు, చదువుల కోసం ఇక్కడ నివసించే బ్యాచిలర్లు, విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు ఎక్కువగా బయటి ఆహారంపైనే ఆధారపడతారు. తాజా ధరల పెంపుతో వీరి నెలవారీ బడ్జెట్‌పై రూ. 500 నుంచి రూ. 1000 వరకు అదనపు భారం పడుతుందని అంచనా. నగరవ్యాప్తంగా రోజుకు సుమారు 6 లక్షల బిర్యానీ ప్లేట్లు అమ్ముడవుతాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఈ లెక్కన, సగటున ఒక్కో ప్లేట్‌పై రూ. 30 పెరిగినా నగరవాసులపై రోజుకు రూ. 1.8 కోట్లు, నెలకు రూ. 54 కోట్ల అదనపు భారం పడుతోంది. ఆన్‌లైన్ ఫుడ్ యాప్‌లలో ఆర్డర్ చేసేవారికి డెలివరీ, ప్యాకింగ్ ఛార్జీలతో కలిపి బిల్లు మరింత పెరుగుతోంది. అయితే, ఈ ధరల పెంపునకు బలమైన కారణాలు ఉన్నాయని హోటల్ యజమానులు వివరిస్తున్నారు. గత ఆరు నుంచి ఎనిమిది నెలలుగా ముడిసరుకుల ధరలు 15% నుంచి 20% వరకు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని వారు స్పష్టం చేస్తున్నారు. బిర్యానీ తయారీలో కీలకమైన నాణ్యమైన నెయ్యి ధర హోల్‌సేల్ మార్కెట్‌లో కిలోకు రూ. 580 నుంచి రూ. 800 దాటింది. పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తుల ధరలు కూడా 20% వరకు పెరిగాయి. వీటికి తోడు నిర్వహణ వ్యయాలు కూడా భారీగా పెరిగాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర గతంలో రూ. 1,750 ఉండగా, ఇప్పుడు రూ. 3,080కి చేరింది. వంట నూనె లీటరు రూ. 150కి ఎగబాకగా, నాణ్యమైన బియ్యం కిలో రూ. 100కు చేరువైంది. చికెన్, కూరగాయల ధరలు సైతం అధికంగానే ఉంటున్నాయి. ఈ స్థాయిలో పెరిగిన పెట్టుబడి వ్యయాన్ని తట్టుకోలేకే, తప్పనిసరి పరిస్థితుల్లో ఆ భారాన్ని వినియోగదారులపై మోపాల్సి వస్తోందని రెస్టారెంట్ల నిర్వాహకులు చెబుతున్నారు. దీంతో ఒకప్పుడు అందరికీ అందుబాటులో ఉన్న బిర్యానీ ఇప్పుడు ప్రియంగా మారింది.

లాభాలు పోయి.. నష్టాలు వస్తున్నాయి: కంచర్ల అశోక్ రెడ్డి

నగరంలో హోటల్ బిజినెస్ పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కంచర్ల అశోక్ రెడ్డి తెలిపారు. లాభాలు పోయి.. నష్టాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముడిసరుకుల ధరలు పెరగడంతో చేసేదేం లేక కొన్ని హోటళ్లు ధరలు పెంచేశాయని వెల్లడించారు. దీంతో కస్టమర్లు దూరమవుతారనే బాధ ఉందన్నారు. కానీ, పెంచకుంటే హోటళ్లు నడపలేని దుస్థితి దాపురించిందని ఆయన పేర్కొన్నారు.

ఇండియా కూటమిలో లుకలుకలు!

(మొదటి పేజీ తరువాయి)

పక్షాలైన సమాజ్వాది, కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటు వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. 403 అసెంబ్లీ స్థానాలు ఉన్న యూపీలో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 181 సీట్లు కావాలని డిమాండ్ చేస్తోంది. ఈ విషయాన్ని అఖిలేష్ యాదవ్ స్వయంగా ప్రకటించారు. ఢిల్లీలో ఓ మీడియా సమ్మిట్ వేదికపై అఖిలేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ వంద సీట్లు కంటే ఎక్కువే కోరుతోందని.. 200 కంటే కొంచెం తక్కువగా.. అంటే 180కి ఒకటి కలిపి అడిగిందని తనదైన శైలిలో వ్యంగ్యంగా.. అసంతృప్తి ధోరణితో వ్యాఖ్యానించారు.

సార్వత్రిక ఎన్నికల్లో మంచి ఫలితాలు...

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ లో సమాజ్వాది– కాంగ్రెస్ కూటమి మంచి ఫలితాలు సాధించింది.. 80 పార్లమెంట్ స్థానాలకు గాను 43 సీట్లు గెలుచుకొని భారతీయ జనతా పార్టీకి షాక్ ఇచ్చింది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగించాలని కాంగ్రెస్ భావిస్తోంది. నాడు 17 స్థానాల్లో పోటీ చేసి 6 చోట్ల గెలుచుకున్న ఉత్సాహంతో.. ఇప్పుడు ఏకంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు సగం అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ కోరుతోంది. రాజకీయ వర్గాల్లో ఇదో సంచలనంగా మారుతుంది. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేసిన కాంగ్రెస్.. కేవలం రెండు సీట్లు మాత్రమే గెలుచుకుంది. సమాజ్ వాది పార్టీ 11 స్థానాల్లో విజయం సాధించి రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా బలంగా నిలిచింది. ఈ గణాంకాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి కాంగ్రెస్ పార్టీకి కేవలం 60 నుంచి 70 సీట్లు మాత్రమే కేటాయించాలని అఖిలేష్ భావిస్తున్నారు.

బలం లేకపోయినా..

యూపీలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి బలం లేదని.. అయినా సరే భారీ సంఖ్యలో సీట్లు డిమాండ్ చేయడాన్ని సమాజ్వాది పార్టీ వర్గాలు అతిగా పరిగణిస్తున్నాయి. ఇరు పార్టీల నేతలు ఒకరి కంచుకోటలో మరొకరు రాజకీయ యాత్రలు చేస్తున్నారు. ఒకవైపు కాంగ్రెస్ తో తమ సంబంధాలు బాగానే ఉన్నాయని.. కలిసికట్టుగానే బిజెపిని ఓడిస్తామని అఖిలేష్ పైకి చెబుతున్నారు. తాము ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలో ఇప్పటికే నిర్ణయించుకున్నామని స్పష్టం చేయడం ద్వారా కాంగ్రెస్కు గట్టి సంకేతాలు పంపారు. కాకా ఈనెల 17న ఇరు పార్టీల మధ్య అధికారికంగా సీట్ల పంపకాలపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. గతంలో మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు విషయంలో కాంగ్రెస్ అనుసరించిన కఠిన వైఖరి వల్ల కూటమికి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. అందుకే యూపీలో అఖిలేష్ యాదవ్ మాత్రం కాంగ్రెస్ ఒత్తిడికి తలొగ్గే పరిస్థితి లేదని అంచనా వేస్తున్నారు

తెలంగాణలో సందీప్ సక్సెస్ అవుతారా?

(మొదటి పేజీ తరువాయి)

ఆయన నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా సందీప్ అడుగులు వేస్తే మాత్రం సగం సమస్యలు తొలగిపోయే పరిస్థితి ఉంది. రేవంత్ మార్కు రాజకీయ శైలికి అనుగుణంగా, ప్రభుత్వ పాలనలో జోక్యం చేసుకోకుండా కేవలం సంస్థాగత ప్రక్షాళన పై దృష్టి పెడితే.. ఇన్చార్జిగా ఆయన మనుగడ సాఫీగా సాగే అవకాశం ఉంది. గతంలో కొందరి ఇంచార్జ్ లు స్థానిక సర్కూట్



పాలిటిక్స్ లో వేలు పెట్టి విఫలమైన చరిత్రను సందీప్ దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది.

అధిష్టానం ఆలోచన చేస్తే..

కాంగ్రెస్ అధిష్టానం లేదా హై కమాండ్ లోని కొందరు పెద్దల ఆలోచనల మేరకు.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి మాత్రమే పూర్తిగా పట్టు ఉండకూడదు, పార్టీ హై కమాండ్ నియంత్రణ ఉండాలి అని ఉద్దేశంతో సందీప్ కు అదనపు అధికారాలు అప్పగిస్తే మాత్రం తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త రచ్చ మొదలు కావడం ఖాయం. ఒకవేళ ఇంచార్జ్ కనుక పార్టీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ.. క్యాడర్, నామినేటెడ్ పదవుల విషయంలో పెత్తనం చెలాయించాలని చూస్తే.. అది సీఎం వర్గానికి, పార్టీలోని ఇతర సీనియర్ల మధ్య ఉండే నిప్పు రాజేస్తుంది. ఇప్పటికే వివిధ రూపాల్లో నడుస్తున్న అంతర్గత పోరు కాస్త తారాస్థాయికి చేరి.. పార్టీని తీవ్ర సంక్షోభంలో పెట్టే ప్రమాదం ఉంది.



పెన్షన్ లబ్ధిదారులకు గుడ్ న్యూస్!

రాష్ట్రంలో లక్షలాది మంది వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు చేయూత పథకం ద్వారా ప్రతినెలా సామాజిక పెన్షన్ పొందుతున్నారు. అయితే తాము అధికారంలోకి వస్తే పెన్షన్ మొత్తాన్ని నాలుగువేల రూపాయలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. మేనిఫెస్టోలో సైతం పొందుపరిచింది. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్న తరుణంలో పింఛన్ మొత్తాన్ని పెంచేందుకు నిర్ణయించింది. ఇటీవల నల్గొండ జిల్లా ఏచూరి గార్డెన్స్ లో కొత్తగా మంజూరు అయిన చేయూత పెన్షన్లను పంపిణీ చేసిన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ కీలక ప్రకటన చేశారు.

చేయూత పథకం కింద..

ప్రస్తుతం చేయూత పథకం కింద.. ఒక్కో లబ్ధిదారుడుకు 2000 రూపాయలు చొప్పున పెన్షన్ అందుతోంది. ఆ మొత్తాన్ని నాలుగు వేలకు పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ప్రకటన చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చేయూత పేరుతో రాజశేఖర్ రెడ్డి పింఛన్ మొత్తాన్ని పెంచారు. అయితే ఏపీలో మాత్రం కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచింది. తెలంగాణలో మాత్రం అక్కడి లబ్ధిదారులు ఎదురుచూస్తూ వచ్చారు. ఎట్టకేలకు ప్రభుత్వం దీనిపై ఒక నిర్ణయానికి వచ్చింది.

ఎన్నికలు దగ్గర పడుతుండడంతో..

కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించింది. ఎన్నికలు సమీపిస్తుండడంతో అభివృద్ధితోపాటు సంక్షేమంపై దృష్టి పెట్టింది. ఇప్పటికే కొత్త పింఛన్లను మంజూరు చేసింది. అయితే వృద్ధాప్య పింఛన్లను కాకుండా ఇతర పెన్షన్లను అందించింది. ఇప్పుడు ఏకంగా ఉన్న పింఛన్ మొత్తాన్ని రెట్టింపు చేసి అందించేందుకు నిర్ణయం తీసుకోవడం విశేషం. ప్రజల్లో సానుకూలత పెంచుకునేందుకు ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. చూడాలి చివరకు ఏం జరుగుతుందో..

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణం
మంగళవారం
17-11-2026
3



ఏఐ దుర్వినియోగంపై కేంద్రానికి చిరంజీవి విజ్ఞప్తి..

కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన మెగాస్టార్

ఏఐ, డీప్‌ఫేక్‌ల ముప్పుపై చర్యలు కోరుతూ కేంద్రానికి చిరంజీవి విజ్ఞప్తి

హోంమంత్రి అమిత్ షా సూచనల మేరకే ఈ చర్య

కళాకారుల గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత అన్న మెగాస్టార్

ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డీప్‌ఫేక్‌ల దుర్వినియోగంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర హోం, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖలను ఉద్దేశించి రాసిన ఒక విజ్ఞాపన పత్రాన్ని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి అందజేశారు.ఇటీవల హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చిరంజీవి తన కుమారుడు రామ్ చరణ్‌తో కలిసి భేటీ అయ్యారు. ఏఐ ద్వారా రూపొందిస్తున్న కంటెంట్ వల్ల కళాకారుల హక్కులు, గౌరవానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని ఆ సమావేశంలో వివరించారు. దీనిపై స్పందించిన అమిత్ షా, ఈ అంశాన్ని ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తుందని, కఠినమైన నిబంధనలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి అధికారికంగా ఒక వినతిపత్రం సమర్పించాలని చిరంజీవికి సూచించారు.అమిత్ షా సూచనల మేరకు చిరంజీవి ఈ వినతిపత్రాన్ని కిషన్ రెడ్డికి సమర్పించారు. అనంతరం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా చిరంజీవి స్పందిస్తూ.. "సంబంధిత మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసి ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్తానని కిషన్ రెడ్డి భరోసా ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు. కళాకారుల గౌరవం, గుర్తింపు, సృజనాత్మక హక్కులతో పాటు ప్రతి పౌరుడి భద్రతను కాపాడటం మనందరి సమిష్టి బాధ్యత. సాంకేతికత సృజనాత్మకతను పెంచాలి కానీ, గౌరవాన్ని నాశనం చేయకూడదు" అని పేర్కొన్నారు.

ఈ నెల 20న కోస్తాంధ్రను తాకనున్న తీవ్ర తుపాను..



ఈ నెల 20వ తేదీన కోస్తాంధ్ర తీరాన్ని తీవ్ర తుపాను తాకనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ముప్పు పొంచి ఉన్నందున క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని సచివాలయంలో ఉన్న ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఆయన అధికారులతో తాజా పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న తీవ్ర వాయుగుండం క్రమంగా బలపడుతోందని, ఇవాళ సాయంత్రానికి ఇది తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపారు. గతంలో వచ్చిన అర్నబ్ తుపాను తరహాలోనే దీని తీవ్రత కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రానున్న తుపాను ప్రభావం ప్రధానంగా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ విభాగం అంచనా వేసింది. తుపాను కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సీఎం సూచించారు. గతంలో కేంద్ర బృందం చేసిన సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తీవ్ర ప్రభావం ఉండే అవకాశమున్న ప్రాంతాలకు ముందస్తుగానే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తుపాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించేలా సిబ్బందిని, యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అదే సమయంలో భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటిని సమర్థవంతంగా రిజర్వాయర్లకు మళ్లించేలా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

రాంనగర్‌లో అదుపుతప్పి బీభత్సం సృష్టించిన కొత్త కారు

కూరగాయల బండితో పాటు నిలిపి ఉంచిన వాహనాలను ఢీకొట్టిన వైనం

ప్రమాదంలో కూరగాయలు విక్రయించే మహిళకు తీవ్ర గాయాలు

హైదరాబాద్‌లోని రాంనగర్ ప్రాంతంలో సోమవారం ఉదయం ఓ కారు తీవ్ర బీభత్సం సృష్టించింది. కొత్తగా కొనుగోలు చేసిన కారు అదుపుతప్పి రోడ్డుపై ఉన్న వాహనాలను, కూరగాయల బండిని ఢీకొడుతూ సమీపంలోని ఓ మెడికల్ షాపులోకి దూసుకెళ్లింది. ఈ ఊహించని ప్రమాదంలో కూరగాయలు విక్రయించుకునే ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. రాంనగర్ కమాన్ వైపు నుంచి స్థానిక దేవాలయం వైపు వెళుతున్న కొత్త కారు ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయింది. అతివేగంతో ముందుకు దూసుకొచ్చిన ఆ వాహనం, తొలుత రోడ్డు పక్కన నిలిపి ఉంచిన పలు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొట్టింది. అనంతరం సమీపంలోని కూరగాయల బండిపైకి దూసుకెళ్లి, చివరకు పక్కనే ఉన్న ఓ మెడికల్ షాపులోకి చొచ్చుకెళ్లి ఆగింది. ప్రమాదం జరిగిన సమయంలో మెడికల్ షాపు మూసి ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. లోపల ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పినప్పటికీ, కూరగాయల బండి వద్ద వ్యాపారం చేసుకుంటున్న మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న వెంటనే ముషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడానికి గల అసలు కారణాలు ఏమిటనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి అతివేగమా, సాంకేతిక లోపమా లేక డ్రైవింగ్ వైఫల్యమా అనే కోణాల్లో విచారణ జరుపుతున్నారు.



గే డేటింగ్ యాప్ ద్వారా వల వేస్తున్న ముఠా అరెస్ట్

కుషాయిగూడ పోలీసుల చేతికి చిక్కిన ఐదుగురు నిందితులు

మత్తుమందు ఇచ్చి నగదు, ఆభరణాలు దోపిడీ

నిందితుల నుంచి 35 తులాల బంగారం స్వాధీనం

వీడియోలు తీసి బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్న వైనం

హైదరాబాద్‌లోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో డేటింగ్ యాప్ కేంద్రంగా సాగుతున్న దారుణ మోసం వెలుగులోకి వచ్చింది. గే డేటింగ్ యాప్ ద్వారా అమాయకులను లక్ష్యంగా చేసుకుని, వారిని ఏకాంతంగా పిలిపించి నిలువుదోపిడీ చేస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ముఠా కార్యకలాపాలపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు గే డేటింగ్ యాప్‌లో ఖాతాలు తెరిచి వ్యక్తులతో పరిచయాలు పెంచుకునేవారు. బాధితులతో మాటలు కలిపి, వారిని నమ్మించి నేరుగా కలుసుకుందామంటూ ఏదో ఒక ప్రైవేట్ గదికి రప్పించేవారు. బాధితులు అక్కడికి చేరుకోగానే వారికి మత్తుమందు కలిపిన పదార్థాలు లేదా పానీయాలు ఇచ్చేవారు.బాధితులు మత్తులోకి జారుకోగానే, వారి వద్ద ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను దోచుకుని నిందితులు పరారయ్యేవారు. అరెస్ట్ చేసిన నిందితుల నుంచి పోలీసులు సుమారు 35 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఒకవేళ బాధితుల వద్ద ఎలాంటి నగదు లేదా విలువైన వస్తువులు దొరకకపోతే, నిందితులు వారి వ్యక్తిగత వీడియోలను మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసేవారని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఆ వీడియోలను బయటపెడతామని, పరువు తీస్తామని బాధితులను తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేసి, వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజేవారని అధికారులు పేర్కొన్నారు.ఈ ఘటనపై కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ ముఠా చేతిలో ఇంకా ఎంతమంది బాధితులు మోసపోయారనే కోణంలో లోతైన విచారణ జరుపుతున్నారు.

హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం

ప్లాట్‌ఫారాలు 5, 6 మధ్య నిలిపి ఉంచిన ఖాళీ కోచ్‌లో చెలరేగిన మంటలు

సకాలంలో స్పందించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

ప్లాట్‌ఫారాలు 5, 6 మధ్య నిలిపి ఉంచిన ఖాళీ కోచ్‌లో చెలరేగిన మంటలు

హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో సోమవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్టేషన్‌లోని 5, 6 నంబర్ ప్లాట్‌ఫారాల మధ్య ట్రాక్‌పై నిలిపి ఉంచిన ఒక ఖాళీ రైలు బోగీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఆ బోగీలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ముప్పు తప్పింది.సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో రైలు బోగీ నుంచి దట్టమైన పొగలు, మంటలు ఎగిసిపడటాన్ని గుర్తించిన స్టేషన్ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. ఆలస్యం చేయకుండా 6:35 గంటలకు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజిన్లు, సిబ్బంది తీవ్రంగా శ్రమించి సాయంత్రం 7:15 గంటల కల్లా మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. సకాలంలో మంటలను ఆర్పడంతో అవి పక్కనే ఉన్న ఇతర కోచ్‌లకు గానీ, ప్లాట్‌ఫారానికి గానీ వ్యాపించలేదు. ఈ ఘటనపై దక్షిణ మధ్య రైల్వే (గ్రాజ=) అధికారికంగా స్పందించింది. మంటలు చెలరేగిన బోగీ పూర్తిగా ఖాళీగా ఉందని, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని, ప్రాణనష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. అయితే రైలు బోగీలో మంటలు చెలరేగడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టినట్లు రైల్వే శాఖ వెల్లడించింది. ప్రమాద తీవ్రత సకాలంలో తగ్గడంతో స్టేషన్ అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఎల్ ని నో పై నేడు అవగాహన ర్యాలీ!

జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి:

సంగారెడ్డి ప్రతినిధి: జాతీయ పత్రికా దినోత్సవం జాతీయ జర్నలిజం దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 9:00 గంటలకు సంగారెడ్డిలో టియు డబ్ల్యూజే – ఐజెయూ యూనియన్ ఆధ్వర్యంలో ఎల్ ని నో వాక్ నిర్వహిస్తున్నామని సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆసిఫ్ ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్ స్మాల్ మీడియం పేపర్స్ అధ్యక్షుడు సిద్ధిక్ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్ తెలిపారు.తమ యూనియన్ ఏడు దశాబ్దాలుగా అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహించిందని యాదగిరి తెలిపారు. ఇటీవల సంగారెడ్డిలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించామని చెప్పారు. సామాజిక బాధ్యతలో భాగంగాఎల్ నినో విపత్తుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు.ఇందులో భాగంగా సంగారెడ్డి ఐబీ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నామని వివరించారు. ఎల్ ని నో విపత్తు కారణంగా నీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు. అంతేకాకుండా కరెంటు ఉత్పత్తిలో కూడా సమస్య వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ సమస్యలను అధిగమించడానికి పొదుపు పాటించడం ఒక్కటే మార్గమని యాదగిరి పేర్కొన్నారు. నీటి పొదుపును పాటించుదాము, కరెంటు పొదుపును పాటించుదాము.. అనే నినాదాలతో ఈ అవగాహన కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

క్రైమ్ మిర్రర్ , పాలకీడు : పాలకీడు మండలం శూన్యపాడు గ్రామంలో పాడి పశువులకు అదానీ ఫౌండేషన్ సహాయ సహకారంతో సోమవారం పశు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నీమా నాయక్ , అదానీ ఫౌండేషన్ సీఎస్ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రాజబాబు ప్రారంభించారు.మండల పశు వైద్య అధికారి డా.డి.శ్రీనివాస్ ఈ క్యాంపులో 55 పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు , చిన్న దూడలకు 50 నట్టల మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో కాల్సియం, మెగ్నీషియం లవణాలు,లవణ మిశ్రమాలు రైతులకు గ్రామ సర్పంచ్ ద్వారా అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు పోషకులు ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దామరచర్ల పశు వైద్య అధికారి సందీప్ కుమార్ , సిబ్బంది ఎల్ఎస్ఏ కృష్ణా, గోపాలమిత్ర బాలస్వామి,బాలకృష్ణ, మధు,దేవి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో ప్రజలు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

భీమలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు!

సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు -- డా. చినుకని శివ ప్రసాద్



క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రకృతి అనుకూలంగా ఉండాలని కోరుతూ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. చినుకని శివ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా డా. చినుకని శివ ప్రసాద్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతంలో హెచ్చుతగ్గులు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రకృతి అనుకూలించి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు, జలాశయాలు నీటితో కళకళలాడాలని, రైతుల పొలాల్లో పంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు.రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని, వ్యవసాయం సుభిక్షంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా ప్రజలకు మేలు జరగాలని శివుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు శివానందం, జంగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ వృత్తి విద్య పై విద్యార్థులకు అవగాహన

క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల : పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు సోమవారం విద్యార్థులకు వివిధ వృత్తుల గురించిన ప్రాథమిక అవగాహన, నైపుణ్యాలు మరియు ఆసక్తిని పెంపొందించేందుకు 'పూర్వ వృత్తి విద్య' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా వృత్తుల నిపుణులు ఎలక్ట్రీషియన్ యాదగిరి,ప్లంబర్ రవికుమార్,ఫార్మర్ సిహెచ్ శ్రీను తరగతులు నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుండే వివిధ వృత్తుల పట్ల అవగాహన కల్పించేందుకు ఫ్రీ ఒకేషనల్ ఎడ్యుకేషన్ తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.



ఎలికేశ్వరం-1లో ఇసుక దందా..

వసూళ్లకు అడ్డూ అదుపూ లేదా?

లోడింగ్ ముసుగులో లారీకి రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు అదనపు భారం

మమ్మల్ని అడిగేదెవరు? అన్నట్లుగా యాజమాన్యం వ్యవహారం?

పీఓ పర్యవేక్షణపై అనుమానాలు, తెరవెనుక సహకారం ఎవరిది?

అనుమతుల పరిధి ఎంత? నదిలో తవ్వకాల లెక్కెంత?

మైనింగ్ శాఖ నిద్రావస్థలో ఉందా?





క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని ఎలికేశ్వరం-1 ఇసుక క్వారీలో వసూళ్ల వ్యవహారం తీవ్ర చర్చకు దారితీస్తోంది. ప్రభుత్వ నిబంధనలు, అధికారిక అనుమతులు, ఆన్‌లైన్ ఇసుక సరఫరా విధానాలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లోడింగ్ చార్జీల పేరుతో ఒక్కో లారీపై రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా ప్రశ్నించే నాథుడే లేడా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్వారీ యాజమాన్యం వ్యవహారశైలి చూస్తుంటే తమను అడిగేవారెవరనే ధీమాతోనే వసూళ్లకు పాల్పడుతున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

లోడింగ్ ముసుగులో వసూళ్ల దందా

ప్రభుత్వ ఆన్‌లైన్ విధానంలో ఇసుక కొనుగోలు చేసి, నిర్ణీత చార్జీలు చెల్లించి క్వారీకి చేరుకుంటున్న లారీ యజమానులు, డ్రైవర్లకు అదనపు వసూళ్ల రూపంలో మరింత ఆర్థిక భారం పడుతోందనే ఆరోపణలు ఉన్నాయి. అధికారికంగా చెల్లించిన మొత్తానికి అదనంగా మరో రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు ఎందుకు చెల్లించాల్సి వస్తోందని లారీ యజమానులు ప్రశ్నిస్తున్నారు. అదనపు డబ్బులు చెల్లించకపోతే లోడింగ్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతితో నిర్వహించే ఇసుక వ్యాపారంలో అదనపు వసూళ్లకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఈ మొత్తాలకు అధికారిక రసీదులు ఇస్తున్నారా? వసూలవుతున్న డబ్బులు ఎవరికి చేరుతున్నాయి? లోడింగ్ చార్జీల పేరుతో జరుగుతున్న ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు సమాచారం లేదా? తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

పీఓ పర్యవేక్షణ ఏది? అండదండలు ఉన్నాయా?

క్వారీలో జరిగే కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. ముఖ్యంగా పీఓ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తూ ప్రభుత్వ నిబంధనలు అమలయ్యేలా చూడాల్సి ఉంటుంది. అయితే అదనపు వసూళ్ల ఆరోపణలు కొనసాగుతుండటంతో పర్యవేక్షణ వ్యవస్థ పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్వారీలో ఏం జరుగుతోంది? లారీ యజమానుల నుంచి ఎంత వసూలు చేస్తున్నారు? అదనపు వసూళ్లకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వచ్చాయి? అన్న విషయాలపై పీఓకు అవగాహన ఉందా? లేక అన్నీ తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. క్వారీ యాజమాన్యానికి అధికారుల అండదండలు ఉన్నాయనే అనుమానాలకు తావివ్వకుండా సంబంధిత అధికారులు పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలి.

అనుమతులు కొంత.. తవ్వకాలు ఎంత?

ఇక ఎలికేశ్వరం-1 క్వారీలో ఇసుక తవ్వకాల వ్యవహారం మరో కీలక చర్చనీయాంశంగా మారింది. క్వారీకి ప్రభుత్వం మంజూరు చేసిన విస్తీర్ణం ఎంత? తవ్వకాలకు అనుమతించిన ఇసుక పరిమాణం ఎంత? ఇప్పటివరకు ఎంత మేరకు ఇసుక వెలికితీశారు? అనుమతించిన హద్దులు దాటి తవ్వకాలు జరిగాయా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కాగితాలపై ఉన్న అనుమతులకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న తవ్వకాలకు మధ్య వ్యత్యాసం ఏమైనా ఉందా అనే కోణంలోనూ విచారణ జరగాలి. అనుమతించిన విస్తీర్ణం, వాస్తవ తవ్వకాల ప్రాంతం, వెలికితీసిన ఇసుక పరిమాణం, రవాణా చేసిన ఇసుక వివరాలను సంబంధిత శాఖలు సమగ్రంగా పరిశీలించాలి. అవసరమైతే సాంకేతిక బృందంతో సంయుక్త సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలి.

మైనింగ్ శాఖ మౌనం వెనుక మర్మమేమిటి?

ఇసుక తవ్వకాలు, లోడింగ్, రవాణా ప్రక్రియలో పారదర్శకత ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా, వినియోగదారులపై అదనపు భారం పడకుండా చూడాల్సిన బాధ్యత మైనింగ్ శాఖతో పాటు సంబంధిత అధికారులపై ఉంది. అయినప్పటికీ ఎలికేశ్వరం-1 క్వారీలో అదనపు వసూళ్ల ఆరోపణలు వినిపిస్తుండటం శాఖ పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. గతంలోనూ ఇసుక క్వారీల్లో అదనపు వసూళ్ల వ్యవహారాలు వార్తల్లోకి వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరవాల్సిన అవసరం ఉంది. కేవలం కార్యాలయాల్లో కూర్చొని నివేదికలు తెప్పించుకోవడం కాకుండా నేరుగా క్వారీని సందర్శించి, లారీ యజమానులు, డ్రైవర్ల నుంచి వివరాలు సేకరించాలి. అధికారిక చార్జీలు, వాస్తవ వసూళ్ల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించరా

ఎలికేశ్వరం-1 క్వారీలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అదనపు వసూళ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్, మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. క్వారీలో అనుమతించిన పరిమాణం మేరకే తవ్వకాలు జరుగుతున్నాయా? లోడింగ్ పేరుతో అదనపు వసూళ్లు జరుగుతున్నాయా? అధికారుల పర్యవేక్షణ సక్రమంగా ఉందా? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి ఎలాంటి నష్టం వాటిల్లిందో కూడా లెక్కలు తేల్చాలి. ఇసుక క్వారీ అంటే కొందరి ఇష్టారాజ్యానికి వేదిక కాదు.. అది ప్రభుత్వ నిబంధనల పరిధిలో నడవాల్సిన వ్యవస్థ. మరి ఎలికేశ్వరం-1లో జరుగుతున్న ఆరోపణలపై విచారణ ఎప్పుడు? అదనపు వసూళ్లకు అడ్డుకట్ట ఎప్పుడు? అనుమతులు, తవ్వకాల లెక్కలు బయటపెట్టేదెప్పుడు? ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారా? లేక క్వారీ యాజమాన్యం ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా వ్యవహారం కొనసాగుతుందా? జిల్లా యంత్రాంగం స్పందన కోసం ఎదురుచూడాల్సిందే!

నిఘా వ్యవస్థ నిద్రిస్తే.. 'క్రైమ్ మిర్రర్' కాపు కాస్తుంది

అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న వైస్ చైర్‌పర్సన్ గీత ఆచారి

రైతుల అనుమతి లేకుండా మట్టి తరలిస్తే సహించేది లేదు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్): ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండ తండాలో అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్న వ్యవహారాన్ని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గీత ఆచారి అడ్డుకున్నారు. మూడో వార్డు పరిధిలోని 201 సర్వే నంబర్‌లో రైతులకు సమాచారం ఇవ్వకుండా, వారి అనుమతి లేకుండానే స్వామి కన్స్ట్రక్షన్స్ యాజమాన్యం మట్టి తవ్వి ఏఎల్ఎంటీ సంస్థకు విక్రయిస్తున్నట్లు రైతులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న గీత ఆచారి సంఘటనా స్థలానికి చేరుకుని మట్టి తవ్వకాలను నిలిపివేయించారు. సంబంధిత యాజమాన్యాన్ని నిలదీసి, రెవెన్యూ శాఖ అనుమతులు లేకుండా మట్టిని ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసినప్పటికీ స్పందన లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా మట్టి తరలింపును కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా మూడో వార్డు పరిధిలోని అటవీ ప్రాంతం, ధర్మకంట పరిసరాల్లో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై కూడా ఆమె ఆరా తీశారు. అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా గీత ఆచారి మాట్లాడుతూ.. రైతుల భూములు, హక్కులకు భంగం కలిగించే చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. రైతులను ఎవరైనా భయభ్రాంతులకు గురిచేస్తే వారికి అండగా నిలుస్తామని, ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, కౌన్సిలర్ సునీత, మాజీ కౌన్సిలర్ కర్నాటి విక్రమ్ రెడ్డి, రమేష్ నాయక్, రవి రాథోడ్, ప్రశాంత్ నాయక్, రైతులు లాల్ సింగ్ నాయక్, బిచ్చ నాయక్, గోపి నాయక్, శ్రీను నాయక్, రాజేందర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో ఒకే రాత్రి మూడు ఇళ్లలో చోరీలు

రూ.10,500 నగదు, మొబైల్ ఫోన్ అపహరణ.. రంగంలోకి క్లూస్ టీం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల కేంద్రంలో గుర్తుతెలియని దొంగలు ఒకే రాత్రి మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. ఈ ఘటనలో రూ.10,500 నగదుతో పాటు ఓ మొబైల్ ఫోన్ అపహరణకు గురైంది. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై యుగంధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన దార రాములు ఆదివారం సాయంత్రం భార్యతో కలిసి తాండ్ర గ్రామంలోని కుమార్తె ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి వచ్చి చూడగా ఇంట్లోని బీరువా పగులగొట్టి ఉండటంతో పాటు వస్తువులు చిందరవందరగా కనిపించాయి. బీరువాలో ఉంచిన రూ.9 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. అదేవిధంగా సమీపంలోని వెంకటయ్య ఇంట్లో మొబైల్ ఫోన్, అలివేలు అనే మహిళ ఇంట్లో రూ.1,500 నగదును దొంగలు అపహరించారు. వరుస చోరీలతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దొంగల ఆచూకీ కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



మానవత్వం చూపించిన యువ శౌర్య సేన..!

రోడ్డుపై అనాథగా తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తికి అండగా నిలిచిన రవీందర్ లంటూ టీం







క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : యువ శౌర్య సేన వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు రవీందర్ లంటు యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. రోడ్లపై దీనస్థితిలో తిరుగుతున్న ఓ మతిస్థిమితం లేని వ్యక్తిని చూసిన రవీందర్ యాదవ్ చలించిపోయారు. అతని పరిస్థితిని చూసి తట్టుకోలేక తన తోటి యువ శౌర్య సేన సభ్యులను వెంట తీసుకొని రామంతపూర్ వద్దకు తీసుకెళ్లారు.అక్కడ అతనికి హెయిర్ కటింగ్ చేయించి, కొత్త దుస్తులు వేయించి, అనంతరం ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. ఆ వ్యక్తి పట్ల చూపిన శ్రద్ధ, ఆప్యాయత పలువురి ప్రశంసలు అందుకుంటోంది.ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా యువ శౌర్య సేన నిలిచింది. సేవే లక్ష్యంగా.. మానవత్వమే మార్గంగా ఈ సంస్థ ముందుకు సాగుతోంది.కష్టాల్లో ఉన్నవారికి చేయూతనిస్తూ సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్న యువ శౌర్య సేన సభ్యులు మాటల్లో కాకుండా చేతల్లో మానవత్వాన్ని చాటుకున్నారు. మనిషికి మనిషి తోడుగా నిలవాలనే గొప్ప సందేశాన్ని ఈ సేవా కార్యక్రమం ద్వారా అందించారు. ప్రతిఫలం ఆశించకుండా కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయాలనే గొప్ప మనసుతో ముందుకు వచ్చిన రవీందర్ లంటు యాదవ్‌ను, ఆయనతో పాటు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న యువ శౌర్య సేన సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. మానవత్వానికి మతాలు, ప్రాంతాలు, హద్దులు లేవు.. ఆపదలో ఉన్న మనిషికి అండగా నిలవడమే నిజమైన సేవ!లి వైద్య పరీక్షల అనంతరం సదరు వ్యక్తిని సురక్షిత ఆశ్రమానికి తరలించి, అతని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించేందుకు చర్యలు చేపట్టారు. పోలీసులకు కూడా సమాచారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా యువ శౌర్య సేన జాతీయ అధ్యక్షులు రవీందర్ లంటు యాదవ్ మాట్లాడుతూ, “నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉంది. యువత సమాజ సేవలో భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ శౌర్య సేన ఉపాధ్యక్షుడు పి.గంగాధర్, జాయింట్ సెక్రెటరీ ఉష సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్‌పై ప్రమాదకర స్టంట్లు.. నలుగురిపై కేసు నమోదు




గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రజల ప్రాణాలకు, రహదారి భద్రతకు ప్రమాదకరంగా మారే విధంగా ఫ్లైఓవర్‌పై స్కూటీలతో స్టంట్లు చేస్తూ ఫొటోలు తీసుకున్న నలుగురు యువకులపై అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అరాంఘర్ చౌరస్తా నుంచి బహదూర్‌పురా జూపార్క్ మధ్య ఉన్న మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్‌పై ఈ ఘటన చోటుచేసుకుంది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎ. సేతయ్య వివరాల ప్రకారం.. నవంబర్ 16 అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో నలుగురు యువకులు రెండు యాక్టివా స్కూటీలపై ప్రమాదకర విన్యాసాలు చేస్తూ, ఫ్లైఓవర్‌పై ఫొటోలు దిగుతున్నారు. ఈ చర్యల వల్ల అటుగా వెళ్లే వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగే అవకాశం ఉండటంతో పోలీసులు వారిపై చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో మోటార్ వెహికల్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో మొఘీ కాలనీ, కాలాపత్తర్‌కు చెందిన పింజారి అలీమ్ (21), షేక్ హైజైఫ్ (22), మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా ఉద్గీర్ గ్రామానికి చెందిన షేక్ యమాన్ (22), మరో మైనర్ బాలుడు పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం సంబంధిత యువకులతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదకరమైన, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. యువత సరదా కోసం రోడ్లపై ప్రమాదకర విన్యాసాలు చేస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎ. సేతయ్య సూచించారు.

మోయినాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిణి వాణిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

8 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు.. రూ.6.76 కోట్ల ఆస్తులు గుర్తింపు

గండిపేట(క్రైమ్ మిర్రర్): ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలపై రంగారెడ్డి జిల్లా మోయినాబాద్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. ఆమె విధుల్లో ఉండగా అక్రమ మార్గాల్లో ఆస్తులు సంపాదించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోమవారం ఆమె నివాసం, కార్యాలయం, బంధువులు, అనుచరులకు సంబంధించిన మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో స్థిర, చర ఆస్తులకు సంబంధించిన పలు కీలక పత్రాలను అధికారులు గుర్తించారు. ప్రాథమిక అంచనా ప్రకారం అధికారిణికి సంబంధించిన మొత్తం ఆస్తుల విలువ రూ.6,76,45,738గా ఉన్నట్లు ఏసీబీ వెల్లడించింది. వీటి మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఏసీబీ సోదాల్లో గుర్తించిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి... మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో 283.11 చదరపు గజాల ఓపెన్ ప్లాట్, జనగామ జిల్లా పాలకుర్తిలో 424 చదరపు గజాల మరో ప్లాట్.. మొత్తం విలువ రూ.87.67 లక్షలు. అత్తాపూర్‌లో రూ.63 లక్షల విలువైన నివాస ఫ్లాట్, అత్తాపూర్‌లోనే సుమారు రూ.2.45 కోట్ల విలువైన జీ+2 అంతస్తుల నివాస భవనం. మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలంలో ఎకరం 10 గుంటల వ్యవసాయ భూమి.. విలువ రూ.29.70 లక్షలు, నగదు రూ.5,47,500, మహబూబ్‌నగర్‌లోని తుల్జా భవాని వైన్స్‌లో రూ.50 లక్షల పెట్టుబడి, షేర్లలో రూ.1.30 కోట్ల పెట్టుబడులు, బ్యాంకు ఖాతాల్లో రూ.7,97,238 నిల్వలు, సుమారు 175.1 గ్రాముల బంగారు ఆభరణాలు.. విలువ రూ.2.54 లక్షలు, మహీంద్రా , హ్యుందాయ్ క్రెటా కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు కలిపి రూ.50 లక్షల విలువైన వాహనాలు, గృహోపకరణాలు రూ.5.10 లక్షలు, గతంలో రూ.75 వేల లంచం తీసుకుంటూ పట్టుబడి, గత సెప్టెంబర్ 30న మోయినాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారిణిగా పనిచేస్తున్న సమయంలో రూ.75 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. తాజాగా ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో అవినీతి నిరోధక చట్టం కింద మరో కేసు నమోదు చేశారు. అదనపు ఆస్తులపై కూడా అధికారులు మరింతగా పరిశీలన చేస్తున్నారు. ఈ కేసులో అధికారిణిని పీటీ వారెంట్‌పై హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉంది.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

మైలార్‌దేవ్‌పల్లిలో అక్రమ పేకాట స్థావరంపై పోలీసుల దాడి

రూ.9.30 లక్షల నగదు, 6 సెల్‌ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం..తొమ్మిది మందిపై కేసు నమోదు



గండిపేట(క్రైమ్ మిర్రర్): అక్రమ పేకాట కార్యకలాపాలపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కొరడా ఝుళిపించారు. పట్టేపల్లి ప్రాంతంలోని గుంటల్ షా బాబా దర్గా సమీపంలో ఉన్న కేకేకే మా ఫుర్ ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న అక్రమ పేకాట స్థావరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రూ.9,30,620 నగదు, ఆరు స్మార్ట్‌ఫోన్లు, ఆరు సెట్ల పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసు సిబ్బంది, పెట్రోలింగ్ సిబ్బంది, పంచ సాక్షులతో కలిసి ఫామ్‌హౌస్‌పై ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదుగురిని అదుపులోకి తీసుకోగా, మరికొందరు పోలీసులను గమనించి అక్కడి నుంచి పరారయ్యారు. పోలీసుల విచారణలో నిందితులు గత కొన్ని నెలలుగా సదరు ఫామ్‌హౌస్‌లో డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు వెల్లడించినట్లు సమాచారం. ఫామ్‌హౌస్ యజమాని ఖదీర్‌కు అతని అనుచరుడు షిలా అలియాస్ సామ్ ద్వారా పేకాటలో వచ్చే మొత్తంలో 10 శాతం కమీషన్ చెల్లిస్తున్నట్లు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఖదీర్, బాబానగర్‌కు చెందిన షిలా అలియాస్ సామ్, మోత్కూరి నర్సింహ (42), మహ్మద్ అస్లాం (30), మహ్మద్ జమీల్ (30), ఇన్నారెడ్డి (52), శేఖర్ బాబు (44), మీర్జా, యూసుఫ్‌లను నిందితులుగా పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత చట్టపరమైన సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న వారిని గుర్తించి పట్టుకునేందుకు తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు వెల్లడించారు.

బీజేపీ నేత బుచ్చిరెడ్డి గృహప్రవేశ వేడుకల్లో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





గండిపేట(క్రైమ్ మిర్రర్): బీజేపీ సీనియర్ నాయకుడు సి. బుచ్చిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై బుచ్చిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

రూ.5 లక్షల పూచీకత్తుతో బైండోవర్

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

పాలకీడు మండల ఎస్ఐ కోటేశ్



క్రైమ్ మిర్రర్,పాలకీడు : ప్రభుత్వం నిషేధించిన నాటు సారాయి తయారీ, విక్రయాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పాలకీడు మండల ఎస్ఐ కోటేశ్ హెచ్చరించారు.పాలకీడు మండలం శూన్యంపాడు తండాకు చెందిన రమావత్ గోప, తండ్రి బజ్జ ప్రభుత్వ నిషేధిత నాటు సారాయిని విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో స్థానిక పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి అతని ఇంటిపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒక లీటరు నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు.నాటు సారాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి పాలకీడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.నిందితుడు తిరిగి నాటు సారాయి విక్రయాలు , ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండేందుకు రూ.5 లక్షల పూచీకత్తుతో మండల తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

సిమెంట్ లారీ ప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు

బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ఆర్జీఐఏ సీఐ

గండిపేట(క్రైమ్ మిర్రర్): ఇటీవల భారీ సిమెంట్ లారీ కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి, ఛత్రిపల్లి బిక్షపతి గౌడ్‌లు ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ సీఐ ఈ. సంజయ్‌ను కలిసి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రమాదానికి సంబంధించిన వివరాలను సీఐకి వివరించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదుపై స్పందించిన సీఐ సంజయ్, ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 మంగళవారం 17-11-2026

బాలికపై లైంగిక దాడి యత్నం కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

గండిపేట(క్రైమ్ మిర్రర్): తొమ్మిదేళ్ల బాలికపై లైంగిక దాడికి యత్నించిన కేసులో నిందితుడికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. దీంతో పాటు రూ.1,000 జరిమానా చెల్లించాలని, బాధిత బాలికకు రూ.3 లక్షల పరిహారం అందించాలని న్యాయస్థానం ఆదేశించింది. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట సన్‌షైన్ ఎకోపోలిస్ అపార్ట్‌మెంట్స్‌లో 2024 ఆగస్టు 21న ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. తొమ్మిదేళ్ల బాలిక తనకు కనిపించకుండా పోయిన పెంపుడు చిలుక కోసం వెతుకుతుండగా, అదే అపార్ట్‌మెంట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న అసోం రాష్ట్రానికి చెందిన రనోజ్ తాయే (23) ఆమెకు చిలుకను చూపిస్తానని నమ్మబలికాడు. ఐదో అంతస్తులోని టెర్రస్‌పైకి తీసుకెళ్లి బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. అయితే నిందితుడి నుంచి బాలిక ధైర్యంగా ప్రతిఘటించి అతడిని పక్కకు నెట్టి అక్కడి నుంచి ఏడుస్తూ రెండో అంతస్తుకు పరుగెత్తింది. వెంటనే జరిగిన విషయాన్ని తల్లికి వివరించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి, 2024 ఆగస్టు 22న నిందితుడిని అరెస్టు చేశారు. దర్యాప్తు పూర్తి చేసిన అనంతరం న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ టి. శ్రీనివాస్ 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

పోలీసు సిబ్బందికి అభినందనలు...

ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి, నార్సింగి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. హరికృష్ణారెడ్డి సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించగా, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ డి. విష్ణువర్ధన్‌రెడ్డి, సీడీఓ కె. అంజిలప్ప (పీసీ-10708), సమన్ల సిబ్బంది కె. నిరంజన్ గౌడ్ (పీసీ-4738) కేసు విచారణ ప్రక్రియను సమన్వయం చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. వెంకటేశ్వర్‌రెడ్డి న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదనలు వినిపించారు. వీరి సమన్వయ కృషితో బాధిత బాలికకు న్యాయం జరిగిందని నార్సింగి పోలీసులు తెలిపారు. ఈ కేసులో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను అభినందించారు.

గుంతలతో మల్లికార్జున నగర్ వాసుల అవస్థలు

పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు..

దోమల బెడదతో ప్రజల ఇబ్బందులు






గండిపేట(క్రైమ్ మిర్రర్): అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మిగూడ మల్లికార్జున నగర్‌లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి, వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడికే మహేందర్ కాలనీలోని అంతర్గత రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చి, ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని గతంలో రెండు మూడు పర్యాయాలు అత్తాపూర్ సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద పెరిగి చిన్నారులు, వృద్ధులు సహా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్లపై గుంతలు రోజురోజుకూ పెద్దవిగా మారుతున్నాయని, వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి మరోసారి విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సిబ్బందిని పంపించి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడంతో పాటు ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆడికే మహేందర్ కోరారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కాలనీ వాసులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

క్రైమ్ మిర్రర్ కథనానికి స్పందన.. రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు





గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు కొరడా ఝుళిపించారు. మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 156లో అక్రమంగా ఆక్రమణలకు పాల్పడి నిర్మాణాలు చేపడుతున్న వారిపై రాజేంద్రనగర్ మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. స్థానికుల ఫిర్యాదు, క్రైమ్ మిర్రర్‌లో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు సోమవారం క్షేత్రస్థాయికి చేరుకుని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

ఫిర్యాదుతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం

మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారంటూ స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై క్రైమ్ మిర్రర్ ప్రత్యేక కథనం ప్రచురించడంతో రెవెన్యూ యంత్రాంగం స్పందించింది.

తహసీల్దార్ ఆదేశాలతో కూల్చివేత

స్థానికుల ఫిర్యాదును పరిశీలించిన రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ బొమ్మ రాములు వెంటనే స్పందించి, సర్వే నంబర్ 156లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయికి చేరుకుని ప్రభుత్వ భూమిలో చేపడుతున్న నిర్మాణాలను కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు.

ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు

ప్రభుత్వ భూములను కబ్జా చేయడం, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ బొమ్మ రాములు హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ రెవెన్యూ శాఖ బాధ్యత అని, ఆక్రమణలపై ఫిర్యాదులు అందిన వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు చేపట్టిన కూల్చివేత చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే సర్వే నంబర్ 156లో ప్రభుత్వ భూమి ఎంత విస్తీర్ణంలో ఉందో పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, ఇంకా ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే వాటిని కూడా గుర్తించి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. కేవలం తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసి, భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడటంలో ప్రజల ఫిర్యాదులు, మీడియా కథనాలు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంలో కీలకంగా నిలుస్తున్నాయి. ఆక్రమణలపై అధికారులు ఇదే విధంగా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని మైలార్‌దేవ్‌పల్లి ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీవాణి, సాంబరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు...

చిత్రపురిలో అక్రమ నిర్మాణం సీజ్

రెండు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో మున్సిపల్ అధికారుల చర్యలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): చిత్రపురి హెచ్ఐజి డూప్లెక్స్‌లో అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణంపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకున్నారు. హెచ్ఐజి డూప్లెక్స్ బ్లాక్ నంబర్--3లో నివాసం పైన నిర్మించిన అదనపు సింగిల్ బెడ్‌రూమ్ నిర్మాణాన్ని అధికారులు సీజ్ చేశారు. గతంలో రెండుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకుండా నిర్మాణ పనులు కొనసాగించడంతో ఈ చర్యలు హెచ్ఐజి డూప్లెక్స్ నిర్మాణానికి హెచ్ఎండీఏ అనుమతులు ఇచ్చినప్పటికీ, వాటికి విరుద్ధంగా ఇంటిపై అదనపు గది నిర్మించారని ఫిర్యాదుదారుడు కలగార సుధీర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సదరు నిర్మాణాన్ని సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు కోసమని చెబుతూ, వాస్తవానికి సింగిల్ బెడ్‌రూమ్‌గా నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు సాధారణంగా సంబంధిత కంపెనీల మార్గదర్శకాలు, నిర్దేశిత విధానాల ప్రకారం జరుగుతుందని, ఈ నిర్మాణంపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదుపై స్పందించిన మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణంగా గుర్తించిన భాగాన్ని సీజ్ చేశారు. అధికారుల చర్యలపై చిత్రపురి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే కేవలం సీజ్ చేయడంతో సరిపెట్టకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భాగాన్ని పూర్తిస్థాయిలో తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పాదుక దర్శనం ఆధ్యాత్మికతకు, భక్తికి, వినయానికి ప్రతీక: పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

గండిపేట(క్రైమ్ మిర్రర్): రంగారెడ్డి జిల్లా రామానంద సంప్రదాయ సేవా సమితి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి డివిజన్‌లోని మరాఠా భవన్‌లో పాదుక దర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, పాదుక దర్శనం ఆధ్యాత్మికతకు, భక్తికి, వినయానికి ప్రతీక అని పేర్కొన్నారు. రామాయణంలో భరతుడు శ్రీరాముడి పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన ఘట్టం భక్తి, త్యాగం, ధర్మనిష్ఠలకు నిదర్శనమని తెలిపారు. గురువుల పాదుకలను పూజించడం ద్వారా వారి బోధనలు, ఆశయాలు, మార్గదర్శకత్వాన్ని గౌరవించినట్లవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, గుమ్మడి కుమార్, రాము యాదవ్, మాజీ కౌన్సిలర్ శంకర్, సుభాష్, కృష్ణారెడ్డి, జనార్దన్, సైఇద్, పటేల్, అక్కిం రఘుయాదవ్, నర్సింగ్, రాజేష్ యాదవ్, మైసి రెడ్డి, వాసుబాబు, సిహద్రి, సునీల్, అర్జున్, శేఖర్, స్థానిక నాయకులు కార్యకర్తలు, భక్తులు, అభిమానులు, పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగించాలి ..నేతాజీ భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం అమలవుతున్న పథకాలు, ప్రయోజనాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శివరాంపల్లిలో నేతాజీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి ముడావత్ రేఖ్యా నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభావం చూపకుండా చూడాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు అందుతున్న అన్ని ప్రయోజనాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సాధారణ మరణానికి ప్రస్తుతం అందిస్తున్న రూ.2 లక్షల పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు మంజూరు చేయాలని కోరారు. 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు నెలకు రూ.9 వేల పింఛన్ అందించాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సుమారు 13 లక్షల మంది కార్మికుల లేబర్ కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యూవల్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులు పనుల కోసం వేచి ఉండే అడ్డాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు, నీడ వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి కుక్కల శంకర్, నాయకులు బాణావత్ శంకర్, మేస్త్రి వెంకటేష్, గుర్రంపల్లి రాములు, లక్ష్మణ్, పాండు, హరిబాబు, సావిత్రి, పెంటమ్మ, అలివేలు తదితరులతో పాటు పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొని తమ డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేశారు.

పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా కార్తీక మొదటి సోమవారం వేడుకలు

పవిత్ర కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం వేకువజాము నుంచే స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ చైర్మన్ శిరిగిరెడ్డి రాజారెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) గారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. మహిళా భక్తులు పెద్ద ఎత్తున ఆలయ పరిసరాల్లో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.కార్తీక సోమవారం రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) తెలిపారు. ప్రధానంగా మహిళా భక్తులు ఎలాంటి ఇబ్బంది .

కృష్ణగిరి పాదాల గుట్టపై మరో చారిత్రాత్మక ఘట్టం

గ్రహదోష నివారణ శివలింగం, విజయ గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపన

భక్తిశ్రద్ధలతో మార్మోగిన కృష్ణగిరి పాదాల గుట్ట.. ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన క్షేత్రం





క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : కృష్ణగిరి పాదాల గుట్టపై శ్రీ బాలాజీ సంతరించుకుంది.

గుట్టకు పూర్వవైభవం తీసుకొస్తున్న సేవా ఫౌండేషన్

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆర్. రామలక్ష్మయ్య, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, భూపతిరెడ్డి మాట్లాడుతూ.. శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, జనరల్ సెక్రటరీ వేణేంద్రాచారి తమ గ్రామానికి వచ్చి అంతగోని నర్సింహాగౌడ్ సలహాలు, సూచనలతో సనాతన ధర్మం, హనుమాన్ చాలీసాపై అవగాహన కల్పించారని తెలిపారు.అనంతరం రాధాకృష్ణ ఆలయ నిర్మాణంతో పాటు కృష్ణగిరి పాదాల గుట్టకు పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో మెట్ల నిర్మాణం చేపట్టి, కృష్ణ పాదాలను ప్రతిష్ఠించిన ఘనత నరేష్ కుమార్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాలకు గ్రామస్తులంతా తమ వంతు సహకారం అందించామని తెలిపారు.తాజాగా కందివనం నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులు, ఆయన కుమార్తె వాణి, మనవరాలు అంజలిరెడ్డి, పెద్దబావి కార్తీక్ (పోచయ్య), స్నేహ, బృంద, వశిష్ఠల సహకారంతో గురుగ్రహ శివలింగం, గ్రహదోష నివారణ విగ్రహాల ప్రతిష్ఠాపన చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించిన నరేష్ కుమార్, కార్తీక్, వేణేంద్రాచారిలను గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

తెలంగాణలోనే ప్రత్యేకమైన గురుగ్రహ శివలింగం: నరేష్ కుమార్

ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ.. విజయ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపనకు సహకరించిన శిల్పి రాఘవేందర్ రావు, కార్తీక్, నర్సింహారెడ్డిల సేవలను కొనియాడారు. గురుగ్రహ శివలింగానికి గురువారం రోజున పసుపుతో అభిషేకం చేసి, పసుపు పూలు, శనగలతో పూజలు నిర్వహిస్తే గ్రహదోషాలు తొలగుతాయని భక్తుల విశ్వాసమని వివరించారు.ఈ శివలింగాన్ని ధన్వంతరి యంత్రం, రుద్ర యంత్రం, శీతలాదేవి యంత్రం, గురుగ్రహ యంత్రాలతో ప్రత్యేకంగా ప్రతిష్ఠించామని, తెలంగాణలోనే ఈ తరహా ప్రతిష్ఠాపన ప్రత్యేకతను సంతరించుకుందని పేర్కొన్నారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆకర్షణీయంగా రూపుదిద్దుకున్న గురుగ్రహ శివలింగాన్ని దర్శించుకునేందుకు అంతప్పగూడ, ఎల్లకొండ, గంగ్యాడ, తంగడపల్లి, గొల్లగూడ, శంకర్‌పల్లి, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో హరికృష్ణ, ప్రశాంత్, సుధాకర్, మరాఠి శ్రీను, రాములు గౌడ్, మహిపాల్, శేఖర్, ఉపాధ్యాయురాలు ఆర్. కళావతి, లక్ష్మణ్, భూపాల్, మేకల రామచంద్రయ్య, వెంకటేశ్ గౌడ్, శ్రీశైలం గౌడ్, జగదీశ్, విద్యార్థులు చరణ్, అఖిలేష్, సుశాంత్, మేస్త్రీ కాశయ్యతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.చిన్న సూచన: పత్రికలకు పంపించే ముందు యంత్రాల పేర్లు, ప్రతిష్ఠాపనకు సహకరించిన కుటుంబ సభ్యుల పేర్లు ఒకసారి నిర్ధారించుకుంటే వార్త మరింత స్పష్టంగా ఉంటుంది.

పండెన్ వాగు వద్ద మళ్లీ నిలిచిన పనులు..

స్థానికుల ఆందోళనతో వెనక్కి తగ్గిన అధికారులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): పండెన్ వాగు పరిరక్షణ విషయంలో స్థానిక ప్రజలు, పండెన్ వాగు పరిరక్షణ సమితి చేస్తున్న పోరాటం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మణికొండ పరిధిలోని డ్రీమ్ వ్యాలీ నుంచి పండెన్ వాగు వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ (వర్షపు నీటి కాలువ) పేరుతో చేపడుతున్న పనులపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులుగా మారుతున్నాయన్నది వారి ప్రధాన ఆరోపణ. గత పక్షం రోజులుగా ఈ వివాదం కొనసాగుతున్నప్పటికీ అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో స్థానికుల్లో అసహనం పెరుగుతోంది. గతంలో పనులు ప్రారంభించిన సమయంలో పండెన్ వాగు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానికులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో క్షేత్రస్థాయి అధికారులు పనులను నిలిపివేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించడంతో స్థానికులు ప్రజావాణిలో రెండుసార్లు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ తమ ఫిర్యాదులకు ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని సమితి సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం మళ్లీ పనులు ప్రారంభించేందుకు ప్రయత్నించడంతో స్థానికులు, పండెన్ వాగు పరిరక్షణ సమితి సభ్యులు, సలహాదారులు అక్కడికి చేరుకుని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. దీంతో అక్కడికి చేరుకున్న డిప్యూటీ ఇంజినీర్ కార్తీక్, ఇతర సిబ్బంది స్థానికుల అభ్యంతరాలను, సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ సందర్భంగా పండెన్ వాగు పరిరక్షణ సమితి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. ప్రజలు పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసి, ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా పనులు తిరిగి ప్రారంభించేందుకు ప్రయత్నించడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పనుల స్వరూపం, ఉద్దేశం, వాగు పరిరక్షణపై వాటి ప్రభావం గురించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. సమస్యపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజా ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే సంబంధిత న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఫిర్యాదు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని అందె లక్ష్మణ్ రావు తెలిపారు. పండెన్ వాగు పరిరక్షణ, స్థానిక ప్రజల అభ్యంతరాలు, చేపడుతున్న పనులపై ఉన్నతాధికారులు సమగ్ర పరిశీలన జరిపి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కొంగరఖుర్దు-ఏ భూ వివాదం.. ఆర్డీఓ కీలక హామీ.!

నకిలీ ఓఆర్‌సీలపై విచారణకు రైతుల డిమాండ్

భు సమస్యలను 7 రోజుల్లో పరిష్కారం.. రైతుల్లో ఆశలు..!



మహేశ్వరం ప్రతినిధి క్రైమ్ మిర్రర్: రంగారెడ్డి జిల్లా:మహేశ్వరం మండలం కొంగరఖుర్దు-ఏ గ్రామంలో సుమారు 200 ఎకరాల భూముల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. నకిలీ ఓఆర్‌సీలు సృష్టించి తమ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సోమవారం రైతులు కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.తమ పూర్వీకుల నుంచి వస్తున్న పట్టా భూములు తమకు తెలియకుండానే వక్ఫ్ భూములుగా ఎలా మారాయని, నకిలీ ఓఆర్‌సీల ఆధారంగా హెచ్‌ఎండీఏ నుంచి లేఅవుట్ అనుమతులు ఎలా వచ్చాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది నుంచి భూములు కొని, పక్కనున్న ఇతర రైతుల భూములను కూడా కలిపి వెంచర్ వేశారని, బౌన్సర్లతో బెదిరిస్తున్నారని ఆరోపించారు.స్పందించిన ఆర్డీఓ.. భూములకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించి, సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి 7 రోజుల్లో పరిష్కరించేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తుక్కుగూడ మాజీ చైర్మన్ కాటెంకర్ మధుమోహన్, మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు తెలియకుండా రికార్డుల్లో మార్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సర్వే నంబర్లు 384, 385, 386, 390, 391, 392, 393, 394, 399, 400, 68, 69, 71, 72, 179 పరిధిలోని భూముల రికార్డులను సమగ్రంగా విచారించాలని రైతులు కోరుతున్నారు. ఆర్డీఓ హామీ నెరవేరుతుందా...? అని రైతులు ఎదురుచూస్తున్నారు.



భక్తిశ్రద్ధలతో ఘనంగా ఛఠ్ పూజ వేడుకలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు నేపాల్‌కు చెందిన ప్రజలు ఛఠ్ పూజ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు సూర్య భగవానుడిని ఆరాధిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పండుగలో భక్తులు అత్యంత నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు పాటిస్తారు. ముఖ్యంగా మహిళలు సూర్య భగవానుడి అనుగ్రహం కోసం సుమారు 36 గంటల పాటు కఠిన ఉపవాసం ఉంటారు. పండుగలో భాగంగా పవిత్ర నదులు, జలాశయాల్లో స్నానాలు ఆచరించి సూర్యుడికి అర్ఘ్యం సమర్పిస్తారు. చెరుకుగడలు, పిండివంటలతో తయారు చేసిన తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పండుగ చివరి రోజైన నాలుగో రోజు తెల్లవారుజామున ఉదయించే సూర్య భగవానుడికి నమస్కరించి, అర్ఘ్యం సమర్పించిన అనంతరం ఉపవాస దీక్షను విరమిస్తారు. అనంతరం సాత్విక ఆహారాన్ని స్వీకరిస్తారు. కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు కోసం భక్తులు ఈ పూజలను నిర్వహిస్తారు. ఈ వేడుకల్లో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులంతా భక్తిపారవశ్యంతో ఛఠ్ పూజను జరుపుకున్నారు.

మహిళా సంఘాల ఏర్పాటు, బ్యాంకు రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించాలి



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన విభాగం (యూసీడీ) ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన యూసీడీ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూసీడీ అడిషనల్ కమిషనర్ అనితా గ్రేస్, జాయింట్ కమిషనర్ రాధా, ప్రాజెక్ట్ ఆఫీసర్ మమతాబాయి హాజరయ్యారు. జోన్ పరిధిలో అమలవుతున్న వివిధ యూసీడీ కార్యక్రమాల పురోగతిని సీఓలు, పీఓలు, ఆర్పీలతో సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, మహిళలకు బ్యాంకు రుణాల అనుసంధానం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. స్వయం సహాయక సంఘాల ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్ సూచించారు. ప్రతి రిసోర్స్ పర్సన్ (ఆర్పీ) నెలాఖరులోగా కనీసం 10 కొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మహిళలను సంఘాలుగా సమీకరించి ప్రభుత్వ సంక్షేమ, ఆర్థిక స్వావలంబన కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ప్రతి ఒక్కరూ నెలాఖరులోగా కనీసం రూ.50 లక్షల బ్యాంకు లింకేజ్ రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలని సూచించారు. అర్హత కలిగిన మహిళా సంఘాలకు రుణాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్యాంకులు, సంబంధిత అధికారుల మధ్య సమన్వయం పెంచాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యూసీడీ లక్ష్యాలన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, సంక్షేమ పథకాలు అర్హులైన మహిళలకు చేరేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 మంగళవారం 17-11-2026

ఎంజీఐటీలో బాధ్యతాయుతమైన ఏఐ పాలనపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం





గండిపేట(క్రైమ్ మిర్రర్): కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను పరిశోధన, పరిశ్రమల్లో బాధ్యతాయుతంగా వినియోగించడంతో పాటు దాని నియంత్రణ, నైతిక విలువలపై అధ్యాపకులకు అవగాహన కల్పించే లక్ష్యంతో మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ)లో ఏఐసీటీఈ అటల్ ప్రాయోజిత ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఎంజీఐటీలోని ఎమర్జింగ్ టెక్నాలజీస్ విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ‘పరిశోధన మరియు పరిశ్రమల్లో లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ కోసం బాధ్యతాయుతమైన కృత్రిమ మేధ పాలన’ అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలకు చెందిన 60 మంది అధ్యాపకులు పాల్గొంటున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్ర మోహన్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, కృత్రిమ మేధను అభివృద్ధి చేయడం ఎంత ముఖ్యమో, దానిని బాధ్యతాయుతంగా వినియోగించడం, సమర్థవంతంగా నియంత్రించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను అధ్యాపకులు తమ బోధన, పరిశోధనల్లో అమలు చేయాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడంలో అధ్యాపకుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఏఐ వినియోగంపై విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఆర్‌డీఓకు చెందిన సీఈఎంఐఎల్‌ఏసీ, ఆర్‌సీఎంఏ (మిసైల్స్ అండ్ మెటీరియల్స్) విశిష్ట శాస్త్రవేత్త, ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అఖిలేష్ పాఠక్ మాట్లాడుతూ, కీలకమైన వ్యవస్థల్లో వినియోగించే ఏఐ సాంకేతికత విశ్వసనీయంగా, సురక్షితంగా, పారదర్శకంగా ఉండటంతో పాటు జవాబుదారీతనాన్ని కలిగి ఉండాలని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఎన్‌ఐటీ వరంగల్ ప్రొఫెసర్ సంజయ్ కుమార్ పాండా మాట్లాడుతూ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ పరిశోధన రంగంలో ఎన్నో కొత్త అవకాశాలను కల్పిస్తున్నప్పటికీ, వ్యక్తిగత సమాచార గోప్యత, అల్గారిథమిక్ నిష్పాక్షికత, విద్యా సమగ్రత వంటి అంశాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయని వివరించారు. విద్యార్థులు ఏఐని నైతిక విలువలకు అనుగుణంగా, నిజాయితీగా వినియోగించేలా అధ్యాపకులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ విభాగం ప్రొఫెసర్, ఇన్‌ఛార్జ్ హెచ్ఓడీ డాక్టర్ ఎం. రుద్ర కుమార్ మాట్లాడుతూ, 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి నగరంలో మూడు ఏఐసీటీఈ అటల్ పథకాల కింద అనుమతి పొందిన ఏకైక విభాగంగా తమ విభాగం నిలిచిందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా అధ్యాపకులు బోధన, పరిశోధన రంగాల్లో బాధ్యతాయుతమైన ఏఐ విధానాలను అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ రస్మిత కుమారి మొహంతి మాట్లాడుతూ, ఆరు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఎన్‌ఐటీ వరంగల్, ఎన్‌ఐటీ కురుక్షేత్రతో పాటు వివిధ పరిశ్రమలకు చెందిన నిపుణులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఏఐ విధానాలు, అల్గారిథమిక్ బయాస్, సమాచార గోప్యత, నియంత్రణ వ్యవస్థలు, ఆచరణాత్మక అనువర్తనాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారని వివరించారు. కృత్రిమ మేధ సాంకేతికత వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో దాని వినియోగంపై నైతికత, భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ అధ్యాపకులను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఆదర్శ--ఆప్కో, టీఎన్జీవోఎస్ కాలనీల్లో సమస్యల తిష్ట

సమస్యలు పరిష్కరించాలంటూ అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్యకు బీఆర్ఎస్ నాయకులు, స్థానికుల వినతి



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో గల ఆదర్శ--ఆప్కో, టీఎన్జీవోఎస్ కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అధ్వానంగా మారిన అంతర్గత రహదారులు, రోడ్లపై నిలిచిపోయిన మురుగునీరు, ఎక్కడపడితే అక్కడ పేరుకుపోతున్న చెత్త, సక్రమంగా వెలగని వీధి దీపాలతో కాలనీవాసులు నానా అవస్థలు పడుతున్నారు. సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతూ స్థానికుల తరఫున అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్యకు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కాలనీల్లోని అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. వర్షపు నీరు, మురుగునీరు గుంతల్లో నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో అవి కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికే పలువురు వాహనదారులు అదుపుతప్పి కిందపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కాలనీల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో, రహదారులకు ఇరువైపులా విచ్చలవిడిగా చెత్త వేస్తుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు తెలిపారు. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు, ఈగల బెడద పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదర్శ--ఆప్కో కాలనీ నుంచి టీఎన్జీవోఎస్ 60 అడుగుల ప్రధాన రహదారి వరకు వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. కొన్ని విద్యుత్ స్తంభాలకు దీపాలు లేకపోగా, మరికొన్ని స్తంభాలపై ఉన్న దీపాలు పనిచేయడం లేదని తెలిపారు. దీంతో రాత్రి వేళల్లో ప్రధాన రహదారి చీకటిమయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పరిశ్రమల్లో విధులు నిర్వహించి రాత్రి వేళల్లో ఇళ్లకు తిరిగి వచ్చే మహిళా కార్మికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేసి, పనిచేయని వాటికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలు ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. రోడ్ల మరమ్మతులు, మురుగునీటి నిల్వల తొలగింపు, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాజుల నరేష్ యాదవ్, మాదాస్ వెంకటేష్, రచ్చవారి శ్రీను, గుంటి శివకుమార్, నాగరాజు, పవన్ కుమార్ రెడ్డి, శశిధర్, మంజునాథ్, వెంకట్ రెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ బజాజ్ బైక్ షోరూం ప్రారంభం

ఆలేరు నవంబర్ 16: ఆలేరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహ బజాజ్ బైక్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. షోరూం నిర్వాహకులు పుట్టరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేస్తూ నిర్వాహకులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన షోరూంను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వ్యాపారాన్ని ప్రారంభించడం అభినందనీయమని, ఆలేరు పట్టణ ప్రజలకు నాణ్యమైన ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రావడం సంతోషకరమని వారు పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు అండగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా





పోటీ పరీక్షల అభ్యర్థులకు ప్రత్యేక మోటివేషన్ క్లాస్

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వినూత్న కార్యక్రమం

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా గారి ప్రత్యేక చొరవతో, వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వివిధ ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజీ లెక్చరర్ మరియు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిపుణులు తాళ్లూరి సృజన్ కుమార్ పాల్గొని గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ణూజ, ూ×, కానిస్టేబుల్ తదితర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్, పరీక్షా విధానం, ప్రిపరేషన్, ప్రాక్టీస్, ప్రజెంటేషన్ మరియు సమయ నిర్వహణ వంటి అంశాలపై యువతకు విలువైన సూచనలు, దిశానిర్దేశం చేశారు. ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. తగినంత నిద్ర, పౌష్టికాహారం, వ్యాయామం మరియు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని వివరించారు. పరీక్షల ఒత్తిడిని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం, నిపుణుల సూచనలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతకు అవసరమైన పఠన వాతావరణం, గ్రంథాలయ సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వ ఉద్యోగాల లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. పద్మజ, గ్రేడ్-1 లైబ్రేరియన్ శ్రీ సిహెచ్. మాల్సూర్, గ్రేడ్-3 లైబ్రేరియన్లు శ్రీ బాబు, శ్రీ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ శ్రీ పి. సంతోష్, కార్యాలయ సిబ్బంది మరియు సుమారు 400 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మేఘారెడ్డి సంక్షేమ పథకాల అమలులో అర్హులకే ప్రాధాన్యం

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

పెబ్బేరులో 715 మందికి కొత్త చేయూత పెన్షన్లు మంజూరు: కలెక్టర్ ఆదర్శ్ సురభి...

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





వనపర్తి నవంబర్ 16 క్రైమ్ మిర్రర్: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ, మండల పరిధిలో నూతనంగా మంజూరైన 715 చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వు ప్రతులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. పెబ్బేరులోని వల్లపు రెడ్డి అనసూయమ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో అమలైన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రజా ప్రభుత్వం మరిన్ని పథకాలను అమలు చేస్తోందన్నారు.మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరుగుతోందని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మరో 276 ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకు సుమారు రూ. 9.50 కోట్ల పెన్షన్లు అందిస్తుండగా, కొత్త పెన్షన్లతో కలిపి ఈ మొత్తం సుమారు రూ. 11 కోట్లకు చేరిందన్నారు. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న ఇందిరా కుటుంబ జీవిత బీమా యోజన ద్వారా కుటుంబ పెద్ద మరణిస్తే బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థికసాయం అందించనున్నట్లు వివరించారు.రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత పాలకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆర్థిక భారాలు ఉన్నప్పటికీ హామీలను అమలు చేస్తూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గెజిటెడ్ అధికారుల పరిశీలన అనంతరం అర్హులను గుర్తించి పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేశామన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటికే సుమారు 70 వేల మందికి నెలకు రూ. 17 కోట్ల పెన్షన్లు అందుతున్నాయని, తాజాగా మరో 8,500 మంది కొత్త లబ్ధిదారులు చేరారని తెలిపారు.పెబ్బేరు మండల, మున్సిపాలిటీ పరిధిలో గతంలో 5,250 మంది పెన్షన్లు పొందుతుండగా, తాజాగా మరో 715 మందికి పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.అనంతరం నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులు,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అతిథులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్‌పర్సన్ సుమిత్ర ఎల్లారెడ్డి,కౌన్సిలర్లు శివసాయి,తాటికొండ కృష్ణ, ఆర్డీవో సుబ్రహ్మణ్యం,డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 మంగళవారం 17-11-2026

ఎంజీఐటీలో బాధ్యతాయుతమైన ఏఐ పాలనపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం





గండిపేట(క్రైమ్ మిర్రర్): కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను పరిశోధన, పరిశ్రమల్లో బాధ్యతాయుతంగా వినియోగించడంతో పాటు దాని నియంత్రణ, నైతిక విలువలపై అధ్యాపకులకు అవగాహన కల్పించే లక్ష్యంతో మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ)లో ఏఐసీటీఈ అటల్ ప్రాయోజిత ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఎంజీఐటీలోని ఎమర్జింగ్ టెక్నాలజీస్ విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ‘పరిశోధన మరియు పరిశ్రమల్లో లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ కోసం బాధ్యతాయుతమైన కృత్రిమ మేధ పాలన’ అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలకు చెందిన 60 మంది అధ్యాపకులు పాల్గొంటున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్ర మోహన్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, కృత్రిమ మేధను అభివృద్ధి చేయడం ఎంత ముఖ్యమో, దానిని బాధ్యతాయుతంగా వినియోగించడం, సమర్థవంతంగా నియంత్రించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను అధ్యాపకులు తమ బోధన, పరిశోధనల్లో అమలు చేయాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడంలో అధ్యాపకుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఏఐ వినియోగంపై విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఆర్‌డీఓకు చెందిన సీఈఎంఐఎల్‌ఏసీ, ఆర్‌సీఎంఏ (మిసైల్స్ అండ్ మెటీరియల్స్) విశిష్ట శాస్త్రవేత్త, ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అఖిలేష్ పాఠక్ మాట్లాడుతూ, కీలకమైన వ్యవస్థల్లో వినియోగించే ఏఐ సాంకేతికత విశ్వసనీయంగా, సురక్షితంగా, పారదర్శకంగా ఉండటంతో పాటు జవాబుదారీతనాన్ని కలిగి ఉండాలని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఎన్‌ఐటీ వరంగల్ ప్రొఫెసర్ సంజయ్ కుమార్ పాండా మాట్లాడుతూ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ పరిశోధన రంగంలో ఎన్నో కొత్త అవకాశాలను కల్పిస్తున్నప్పటికీ, వ్యక్తిగత సమాచార గోప్యత, అల్గారిథమిక్ నిష్పాక్షికత, విద్యా సమగ్రత వంటి అంశాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయని వివరించారు. విద్యార్థులు ఏఐని నైతిక విలువలకు అనుగుణంగా, నిజాయితీగా వినియోగించేలా అధ్యాపకులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ విభాగం ప్రొఫెసర్, ఇన్‌ఛార్జ్ హెచ్ఓడీ డాక్టర్ ఎం. రుద్ర కుమార్ మాట్లాడుతూ, 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి నగరంలో మూడు ఏఐసీటీఈ అటల్ పథకాల కింద అనుమతి పొందిన ఏకైక విభాగంగా తమ విభాగం నిలిచిందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా అధ్యాపకులు బోధన, పరిశోధన రంగాల్లో బాధ్యతాయుతమైన ఏఐ విధానాలను అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ రస్మిత కుమారి మొహంతి మాట్లాడుతూ, ఆరు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఎన్‌ఐటీ వరంగల్, ఎన్‌ఐటీ కురుక్షేత్రతో పాటు వివిధ పరిశ్రమలకు చెందిన నిపుణులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఏఐ విధానాలు, అల్గారిథమిక్ బయాస్, సమాచార గోప్యత, నియంత్రణ వ్యవస్థలు, ఆచరణాత్మక అనువర్తనాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారని వివరించారు. కృత్రిమ మేధ సాంకేతికత వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో దాని వినియోగంపై నైతికత, భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ అధ్యాపకులను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఆదర్శ--ఆప్కో, టీఎన్జీవోఎస్ కాలనీల్లో సమస్యల తిష్ట

సమస్యలు పరిష్కరించాలంటూ అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్యకు బీఆర్ఎస్ నాయకులు, స్థానికుల వినతి



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో గల ఆదర్శ--ఆప్కో, టీఎన్జీవోఎస్ కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అధ్వానంగా మారిన అంతర్గత రహదారులు, రోడ్లపై నిలిచిపోయిన మురుగునీరు, ఎక్కడపడితే అక్కడ పేరుకుపోతున్న చెత్త, సక్రమంగా వెలగని వీధి దీపాలతో కాలనీవాసులు నానా అవస్థలు పడుతున్నారు. సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతూ స్థానికుల తరఫున అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్యకు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కాలనీల్లోని అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. వర్షపు నీరు, మురుగునీరు గుంతల్లో నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో అవి కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికే పలువురు వాహనదారులు అదుపుతప్పి కిందపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కాలనీల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో, రహదారులకు ఇరువైపులా విచ్చలవిడిగా చెత్త వేస్తుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు తెలిపారు. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు, ఈగల బెడద పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదర్శ--ఆప్కో కాలనీ నుంచి టీఎన్జీవోఎస్ 60 అడుగుల ప్రధాన రహదారి వరకు వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. కొన్ని విద్యుత్ స్తంభాలకు దీపాలు లేకపోగా, మరికొన్ని స్తంభాలపై ఉన్న దీపాలు పనిచేయడం లేదని తెలిపారు. దీంతో రాత్రి వేళల్లో ప్రధాన రహదారి చీకటిమయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పరిశ్రమల్లో విధులు నిర్వహించి రాత్రి వేళల్లో ఇళ్లకు తిరిగి వచ్చే మహిళా కార్మికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేసి, పనిచేయని వాటికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలు ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. రోడ్ల మరమ్మతులు, మురుగునీటి నిల్వల తొలగింపు, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాజుల నరేష్ యాదవ్, మాదాస్ వెంకటేష్, రచ్చవారి శ్రీను, గుంటి శివకుమార్, నాగరాజు, పవన్ కుమార్ రెడ్డి, శశిధర్, మంజునాథ్, వెంకట్ రెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ బజాజ్ బైక్ షోరూం ప్రారంభం

ఆలేరు నవంబర్ 16: ఆలేరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహ బజాజ్ బైక్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. షోరూం నిర్వాహకులు పుట్టరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేస్తూ నిర్వాహకులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన షోరూంను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వ్యాపారాన్ని ప్రారంభించడం అభినందనీయమని, ఆలేరు పట్టణ ప్రజలకు నాణ్యమైన ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రావడం సంతోషకరమని వారు పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు అండగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా





పోటీ పరీక్షల అభ్యర్థులకు ప్రత్యేక మోటివేషన్ క్లాస్

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వినూత్న కార్యక్రమం

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా గారి ప్రత్యేక చొరవతో, వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వివిధ ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజీ లెక్చరర్ మరియు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిపుణులు తాళ్లూరి సృజన్ కుమార్ పాల్గొని గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ణూజ, ూ×, కానిస్టేబుల్ తదితర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్, పరీక్షా విధానం, ప్రిపరేషన్, ప్రాక్టీస్, ప్రజెంటేషన్ మరియు సమయ నిర్వహణ వంటి అంశాలపై యువతకు విలువైన సూచనలు, దిశానిర్దేశం చేశారు. ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. తగినంత నిద్ర, పౌష్టికాహారం, వ్యాయామం మరియు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని వివరించారు. పరీక్షల ఒత్తిడిని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం, నిపుణుల సూచనలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతకు అవసరమైన పఠన వాతావరణం, గ్రంథాలయ సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వ ఉద్యోగాల లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. పద్మజ, గ్రేడ్-1 లైబ్రేరియన్ శ్రీ సిహెచ్. మాల్సూర్, గ్రేడ్-3 లైబ్రేరియన్లు శ్రీ బాబు, శ్రీ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ శ్రీ పి. సంతోష్, కార్యాలయ సిబ్బంది మరియు సుమారు 400 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మేఘారెడ్డి సంక్షేమ పథకాల అమలులో అర్హులకే ప్రాధాన్యం

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

పెబ్బేరులో 715 మందికి కొత్త చేయూత పెన్షన్లు మంజూరు: కలెక్టర్ ఆదర్శ్ సురభి...

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ






వనపర్తి నవంబర్ 16 క్రైమ్ మిర్రర్: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ, మండల పరిధిలో నూతనంగా మంజూరైన 715 చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వు ప్రతులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. పెబ్బేరులోని వల్లపు రెడ్డి అనసూయమ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో అమలైన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రజా ప్రభుత్వం మరిన్ని పథకాలను అమలు చేస్తోందన్నారు.మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరుగుతోందని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మరో 276 ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకు సుమారు రూ. 9.50 కోట్ల పెన్షన్లు అందిస్తుండగా, కొత్త పెన్షన్లతో కలిపి ఈ మొత్తం సుమారు రూ. 11 కోట్లకు చేరిందన్నారు. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న ఇందిరా కుటుంబ జీవిత బీమా యోజన ద్వారా కుటుంబ పెద్ద మరణిస్తే బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థికసాయం అందించనున్నట్లు వివరించారు.రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత పాలకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆర్థిక భారాలు ఉన్నప్పటికీ హామీలను అమలు చేస్తూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గెజిటెడ్ అధికారుల పరిశీలన అనంతరం అర్హులను గుర్తించి పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేశామన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటికే సుమారు 70 వేల మందికి నెలకు రూ. 17 కోట్ల పెన్షన్లు అందుతున్నాయని, తాజాగా మరో 8,500 మంది కొత్త లబ్ధిదారులు చేరారని తెలిపారు.పెబ్బేరు మండల, మున్సిపాలిటీ పరిధిలో గతంలో 5,250 మంది పెన్షన్లు పొందుతుండగా, తాజాగా మరో 715 మందికి పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.అనంతరం నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులు,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అతిథులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్‌పర్సన్ సుమిత్ర ఎల్లారెడ్డి,కౌన్సిలర్లు శివసాయి,తాటికొండ కృష్ణ, ఆర్డీవో సుబ్రహ్మణ్యం,డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



కంగనా రనౌత్‌తో రవిబాబు హారర్ సినిమా..





టాలీవుడ్ నటుడు, నిర్మాత రానా దగ్గుబాటి మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈసారి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్‌తో ఓ భారీ హారర్ థ్రిల్లర్‌ను నిర్మించేందుకు సిద్ధమయ్యారు. తెలుగు దర్శకుడు రవిబాబు ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. న్యూఢిల్లీలో హాలోవీన్ సందర్భంగా నిర్వహించిన 'హారర్‌కాన్ ఇండియా 2026' కార్యక్రమంలో రానా ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'స్కేరీ పిక్చర్' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ హారర్ థ్రిల్లర్‌లో కంగనా రనౌత్ ప్రధాన పాత్ర పోషించనున్నారు. విభిన్నమైన కథలు, ప్రయోగాత్మక చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న రవిబాబు ఈ సినిమాకు దర్శకత్వం వహించనుండటం విశేషం. తెలుగులో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న రవిబాబు.. ఇప్పుడు తొలిసారిగా హిందీ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు. ఈ ప్రాజెక్టును రానా దగ్గుబాటి నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, స్పిరిట్ మీడియా సంస్థలపై సినిమా రూపొందనుంది. కంగనా తన సామాజిక మాధ్యమ ఖాతాలో రానా ప్రకటించిన వీడియోను పంచుకోవడంతో ఈ ప్రాజెక్టుకు మరింత ప్రచారం లభించింది. తెలుగు సినీ పరిశ్రమలో రవిబాబుకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. 'అనసూయ', 'అవును' వంటి సినిమాలతో హారర్, సస్పెన్స్ థ్రిల్లర్ కథలను విభిన్నంగా తెరకెక్కించగల దర్శకుడిగా పేరు సంపాదించారు. సాధారణ కథనాలకు భిన్నంగా కొత్త ప్రయోగాలు చేయడం ఆయన ప్రత్యేకత. 'అదుగో' వంటి ప్రయోగాత్మక చిత్రంతోనూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఇప్పుడు కంగనా రనౌత్ లాంటి ప్రతిభావంతమైన నటితో హిందీలో హారర్ సినిమా రూపొందిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై ఆసక్తి పెరిగింది. రవిబాబు తనదైన శైలిలో భయానక వాతావరణాన్ని ఎలా సృష్టిస్తారోనని సినీ అభిమానులు ఎదురుచూస్తున్నారు. కంగనా రనౌత్ గతంలో 'రాజ్: ది మిస్టరీ కంటిన్యూస్' సినిమాలో హారర్ నేపథ్యంలో నటించారు. ఆ తర్వాత 'చంద్రముఖి 2' వంటి చిత్రాల్లోనూ కనిపించారు. ఇప్పుడు 'స్కేరీ పిక్చర్'తో మరోసారి హారర్ కథలో ప్రధాన పాత్ర పోషించనున్నారు. దాదాపు 17 ఏళ్ల తర్వాత హిందీలో పూర్తిస్థాయి హారర్ చిత్రంతో ఆమె ప్రేక్షకులను పలకరించబోతున్నారనే చర్చ జరుగుతోంది. మొత్తానికి కంగనా నటన, రవిబాబు దర్శకత్వం, రానా నిర్మాణం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి.

పవన్ కల్యాణ్ 33వ సినిమాకు రంగం సిద్ధం..



దర్శకుల రేసులో అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి..!

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసేవ, పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్న పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మళ్లీ వెండితెరపై సందడి చేయనున్నారనే దాని గురించి టాలీవుడ్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. రాజకీయాల్లో కీలక బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ సినిమాలకు దూరమవుతారని చాలామంది భావించారు. అయితే తన అభిమానుల కోసం మరో చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు ఆయన సిద్ధమవుతున్నారనే ప్రచారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. పవన్ కెరీర్‌లో 33వ సినిమాగా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థపై నిర్మించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో పవన్ కల్యాణ్, దిల్ రాజు కలయికలో వచ్చిన 'వకీల్ సాబ్' మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో పవన్ నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ కలిసి పనిచేయబోతున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.తన రాజకీయ, పాలనా బాధ్యతలకు ఇబ్బంది కలగకుండా పవన్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా కాల్షీట్లు కేటాయించనున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పవన్ 33వ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ప్రాజెక్ట్ కోసం ఇద్దరు ప్రముఖ దర్శకుల పేర్లు వినిపిస్తున్నాయి. వారిలో ఒకరు అనిల్ రావిపూడి కాగా, మరొకరు వంశీ పైడిపల్లి. కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో వరుస విజయాలు అందుకుంటున్న అనిల్ రావిపూడి ప్రస్తుతం వెంకటేశ్, కల్యాణ్ రామ్ కలయికలో తెరకెక్కనున్న మల్టీస్టారర్ పనుల్లో బిజీగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు వంశీ పైడిపల్లి బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో సినిమా చేస్తున్నారు. ఈ ఇద్దరిలో పవన్ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం ఎవరికి దక్కుతుందనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఈ సినిమాలో పవన్ సరసన నటించే హీరోయిన్ విషయంలోనూ పలు పేర్లు తెరపైకి వస్తున్నాయి. 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రుక్మిణి వసంత్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆమె ఎన్టీఆర్ నటిస్తున్న 'డ్రాగన్' సినిమాలోనూ నటిస్తున్నారు.

అనుపమ ఆవేదన!

నాతో క్షమాపణలు చెప్పించారు.. ఇప్పుడు అవే పనులు బహిరంగంగా చేస్తున్నారు



ప్రముఖ టాలీవుడ్ యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియా వేదికగా పెట్టిన ఒక ఆవేదనభరితమైన పోస్ట్ ప్రస్తుతం సినీ వర్గాల్లోనూ, నెట్టింటనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమాజంలో మరియు ఆన్‌లైన్ వేదికలపై మనుషుల ప్రవర్తనలో కనిపిస్తున్న డబుల్ స్టాండర్డ్స్ తనను ఎంతగానో బాధిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఎవరి పేర్లను నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆమె పంచుకున్న ఆ భావోద్వేగపు మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఒకప్పుడు తాను చేసిన కొన్ని చిన్న చిన్న పనులను లేదా సాధారణమైన విషయాలను తీవ్రంగా తప్పుపట్టి, తనను నిందితులుగా భావించేలా చేసిన కొందరు వ్యక్తులే.. ఇప్పుడు అదే పరిస్థితుల్లో పాత్రలు తారుమారైనప్పుడు అవే పనులను బహిరంగంగా చేస్తుండటం విచిత్రంగా ఉందని ఆమె ఎత్తిచూపారు. సంతోషంగా ఉండటం, ఇష్టమైన వారిని మనసారా మెచ్చుకోవడం వంటి చిన్న విషయాలను కూడా కొందరు కావాలనే తప్పుగా చిత్రీకరించారని, పదేపదే ఇతరులకు వివరణలు ఇచ్చుకునేలా చేసి తనను క్షమాపణలు చెప్పే దయనీయ స్థితికి నెట్టారని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, గతంలో తాను చేస్తే తప్పుగా చూపించిన అవే పనులను ఇప్పుడు ఇతరులు ఎలాంటి మొహమాటం, సంకోచం లేకుండా బహిరంగంగా చేస్తున్నారని ఆమె అన్నారు. దీన్ని బట్టి చూస్తే సమస్య అసలు మనం ఏం చేశామన్నది కాదని, అది ఎవరు చేశారన్నదే ఇక్కడ ముఖ్యం అని తనకు స్పష్టంగా అర్థమైందని అనుపమ వాపోయారు. ఇక ఇదే సమయంలో తన సోషల్ మీడియా ఫాలోవర్స్ మరియు నెటిజన్లకు ఆమె ఒక విజ్ఞప్తి చేస్తూ.. తాను ఎవరి కామెంట్‌కు రిప్లై ఇచ్చానో బేరీజు వేస్తూ విశ్లేషణలు చేయవద్దని, అనవసరమైన ట్యాగ్‌లు, మెసేజ్‌లతో తనను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. తనకు సోషల్ మీడియా ప్రపంచానికి అతీతంగా నిజ జీవితంలో ఎన్నో సొంత బాధ్యతలు, వ్యక్తిగత పోరాటాలు ఉన్నాయని, కేవలం సోషల్ మీడియాలో ఆన్‌లైన్ ఇమేజ్ కోసం నటిస్తూ బతకలేనని ఆమె కుండబద్దలు కొట్టారు.కొద్ది రోజుల క్రితం తాను ఒక ప్రేమ వ్యవహారం మరియు వ్యక్తిగత కారణాల వల్ల తీవ్రమైన మానసిక ప్రశాంతత కోల్పోయానని అనుపమ స్వయంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సరిగ్గా అదే కోణంలో ఆమె ఈ తాజా పోస్ట్ పెట్టడంతో, అసలు ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారనే దానిపై నెటిజన్లు రకరకాలుగా చర్చించుకుంటూ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు.

'ఆర్‌సీ 17'లో నాయికగా సాత్విక వీరవల్లి ?



రామ్‌చరణ్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. 'రంగస్థలం' వంటి బ్లాస్‌బస్టర్ హిట్ తర్వాత వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈ సినిమాపై ఇప్పటికై భారీ హైప్ క్రియేట్ అయింది. నేడు ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభం కానుంది. 'ఆర్‌సీ 17' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం తెరకెక్కనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలో రామ్‌చరణ్ సరసన కథానాయికగా నటించేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.గతకొంతకాలంగా బాలీవుడ్ భామలు సారా అర్జున్, అనీత్ పడ్డా పేర్లు వినిపించాయి. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో తెలుగమ్మాయి సాత్విక వీరవల్లి కథానాయికగా ఖరారైందని తెలిసింది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమవుతున్నదీ భామ. తొలి చిత్రం విడుదల కాకముందే ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో ఆమెను కథానాయికగా ఎంపిక చేయడం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ విషయంలో నిజానిజాలెంటో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

ఇన్నర్స్ లేకుండా యాక్షన్ సీన్ చేయాలన్నారు..

రెండు వారాలు వేధించారు: రాధికా ఆప్టే



నటి రాధికా ఆప్టే మరోసారి తనకు ఎదురైన చేదు అనుభవాన్ని బయటపెట్టారు. సినిమా సెట్స్‌లో మహిళా నటీమణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. తన తాజా వెబ్‌సిరీస్ 'అక్క' ప్రమోషన్లలో పాల్గొన్న రాధికా.. గతంలో ఓ సినిమా షూటింగ్ సమయంలో దర్శకుడు, చిత్రబృందం తనను ఇబ్బందికరమైన డిమాండ్లతో వేధించారని వెల్లడించారు. బ్రా లేకుండా, షర్ట్ బటన్లు విప్పి యాక్షన్ సీన్‌లో నటించాలని అడిగారని తెలిపారు. ఓ సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణకు రెండు రోజుల ముందు దర్శకుడు, ఆయన బృందం తన దగ్గరకు వచ్చారని రాధికా ఆప్టే చెప్పారు. బ్రా లేకుండా కేవలం షర్ట్ వేసుకుని, బటన్లు విప్పి ఫైట్ సీన్ చేయగలరా? అని నేరుగా అడిగారని వెల్లడించారు. వారి మాటలు విని ఆశ్చర్యపోయానని, యాక్షన్ సీన్‌లో శరీరం కదిలినప్పుడు షర్ట్ పక్కకు జరిగే అవకాశం ఉంటుందని, కనీస లాజిక్ ఆలోచించరా? అని ఎదురు ప్రశ్నించినట్లు తెలిపారు. దానికి వారు మరో అడుగు ముందుకేసి కేవలం బ్రా, అండర్‌వేర్‌తోనే ఆ సన్నివేశం చేయవచ్చుకదా అని అడిగారని చెప్పారు. అసలు తనతో ఏం చేయించాలని అనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వివరించారు. సినిమా కథ చెప్పినప్పుడు, ఒప్పందం చేసుకున్నప్పుడు ఇలాంటి సన్నివేశాల గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదని రాధికా ఆప్టే పేర్కొన్నారు. ఒకవేళ నగ్నత్వం లేదా శరీర ప్రదర్శనకు సంబంధించిన సన్నివేశాలు అవసరమైతే ముందుగానే స్పష్టంగా చెప్పాలని అభిప్రాయపడ్డారు. షూటింగ్ సమయానికి వచ్చి ఎంతవరకు చూపించాలి? ఏం చూపించాలి? అంటూ పదేపదే చర్చలు జరుపుతూ దాదాపు రెండు వారాల పాటు తనను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. ఈ పరిణామాల వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యానని తన అనుభవాన్ని పంచుకున్నారు. సినిమాల్లో రొమాంటిక్, సన్నిహిత సన్నివేశాల చిత్రీకరణ సమయంలో నటీనటుల అంగీకారం, సౌకర్యం, భద్రతను పర్యవేక్షించేందుకు సాన్నిహిత్య సమన్వయకర్తలు ఉంటారు. అయితే వారి పరిస్థితి కూడా పరిశ్రమలో అంత సులభంగా లేదని రాధికా అన్నారు. నిర్మాతలు చెప్పినట్లే వారు కూడా వ్యవహరించాల్సి వస్తోందని, నటీమణులకు మద్దతుగా మాట్లాడితే కొందరు నిర్మాతలు వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.